News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :258 | ఖమ్మం | శనివారం, నవంబర్ 2, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## 2025 తర్వాతే జనంలోకి కేసీఆర్..!

- అప్పటి వరకు ఫాంహౌస్ ..?
- సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారంటున్న కేటీఆర్
- ప్రతి విషయం స్టడీ చేస్తున్నారట ట్విట్టర్ వేదికగా వెల్లడి ఆస్క్ కేటీఆర్లో నెటిజన్ల ప్రశ్నలకు సమాధానాలు



బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జనంలో కి రావడానికి ఇంకో ఏడాదిపైనే పట్టొచ్చు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే స్వయంగా వెల్లడించడం గమనార్హం. అధికారం కోల్పోయిన తర్వాత ఆయన చాలా అరుదుగా ప్రజల్లోకి వస్తున్నారు. ఫాంహౌస్‌లో ప్రమాదం జరిగి తుంటి ఎముక విరగడంతో చాలా రోజుల పాటు ఆయన మంచానికే పరిమితమయ్యారు. కాస్త కోలుకున్న కేసీఆర్ ఫిబ్రవరి 14న జరిగిన నల్లగొండ జలగర్జన సభకు హాజరయ్యారు. కృష్ణా నీళ్లలో వాటాను తెలంగాణ వదులు కోవడంపై తనదైన శైలిలో స్పందించారు. ఆయన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అతి కష్టంగా కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. తొలుత ప్రమాణస్వీకారోత్సవానికి వచ్చారు. ఆ సందర్భంగా ఆయన స్పీకర్ చాంబర్‌లోనే ప్రమాణం చేశారు. అనంతరం బడ్జెట్ సమావేశాల సందర్భంగా మరోమారు అసెంబ్లీకి వచ్చారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం పూర్తి కాకుండానే సమావేశం నుంచి బయటికి వచ్చి మీడియాతో మాట్లాడి వెళ్లారు. తర్వాత ఎర్రవల్లి ఫాంహౌస్‌కు వెళ్లిన కేసీఆర్ మీడియా ముందుకుగానీ, అసెంబ్లీకి గానీ రాలేదు. జైలు నుంచి విడుదలైన బయటికి ఎ

వివరాలు 2లో..



# పొల్యూషన్ పరేషాన్

## హైదరాబాద్ @171 పాయింట్స్

### న్యూ మలక్ పేటలో 335.. షిర్డీ సాయినగర్ 101

### వాహనాల రద్దీ పెరగడమే కారణమా..?

### రోజురోజుకు పెరుగుతున్న వాయు కాలుష్యం

వివరాలు 2లో..

హైదరాబాద్: రాష్ట్ర రాజధానిని వాయుకాలుష్యం కమ్మేస్తోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రకారం ఇవాళ ఉదయం హైదరాబాద్‌లో 171 ఏక్యూఐ నమోదైంది. ఢిల్లీ తరహాలోనే హైదరాబాద్‌లో వాయు కాలుష్యం పెరిగిపోతుండటం నగరవాసులను కలవరపెడుతోంది. హైదరాబాద్‌లో వాయు కాలుష్యం కారణంగా గత దశాబ్దకాలంలో 6,000 మందికి పైగా మరణాలు సంభవించాయి.

## అరాచకశక్తులు జనసేనలో చేరాయి... పవన్ కల్యాణ్‌తో మాట్లాడుతా

- రాజకీయ పబ్బం కోసం వైసీపీ శక్తులు జనసేనలో చేరాయన్న చింతమనేని
- కూటమి ఓటమికి ప్రయత్నించిన వారే అధికారం చెలాయిస్తామంటే కుదరదని వ్యాఖ్య
- భౌతిక దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక

వివరాలు 2లో..



## వైసీపీ మునిగిపోయిన నావ..

### దోచుకున్న ఆస్తులను కాపాడుకునేందుకే జగన్ ఆరాటం



- వైసీపీలో ఒకరిద్దరు కూడా మిగలడం కష్టమని ఎద్దేవా
- భవిష్యత్తులో అన్న క్యాంటీన్లలో ఫ్రీగా భోజనం పెట్టాలనే ఆలోచన ఉందన్న గంటా
- స్టీల్‌ప్లాంట్ అంశంలో చిత్తశుద్ధితో ఉన్నామని వెల్లడి
- విశాఖకు మరిన్ని ఐటీ కంపెనీలు వచ్చేలా మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారంటూ వ్యాఖ్య

వివరాలు 2లో..

## కుల గణనలో క్యాస్ట్ పేరు తప్పు చెబితే క్రిమినల్ యాక్షన్

### బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

- దీన్ని రాజకీయం చేయొద్దు... ఎలాంటి అపోహలు సృష్టించవద్దు: బీసీ కమిషన్ చైర్మన్
- ఏ తప్పుడు సమాచారం ఇచ్చినా చర్యలు తప్పవని హెచ్చరిక
- అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని వ్యాఖ్య
- కులగణనలో అన్ని కుల సంఘాలు కీలక పాత్ర పోషించాలన్న చైర్మన్



కరీంనగర్: కుల గణన సర్వే సందర్భంగా కులం పేరు తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ హెచ్చరించారు. శుక్రవారం (నవంబర్ 1) చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో బీసీ కమిషన్ సభ్యులు కరీంనగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులగణన అనేది ఓ బృహత్తర కార్యక్రమమని.. ప్రజలంతా దీన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నామని ఇప్పటిదాకా చెప్పుకుంటున్నాం.. అది నిరూపించుకునేందుకే ఈ సర్వే కీలకమన్నారు. సర్వే తప్పు జరిగి బీసీల శాతం అటీటైతే తప్పు మాది కాదని... ప్రజలది, కులసంఘాలదేనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తప్పితే మళ్లీ ఎప్పుడు ఇలాంటి గణన జరుగుతుందో తెలియదని సందేహం వ్యక్తం చేశారు. ఈ గణన ద్వారా బీసీలతో పాటు, అన్ని కులాల జనాభా లెక్కలు, వారి

వివరాలు 2లో..

## సంక్రాంతిలోపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

- సూపర్ సిక్స్‌లో భాగంగా పెన్షన్లు పెంచామని, దీపం పథకం ప్రారంభిస్తున్నామని వెల్లడి
- తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్‌కు మాట్లాడే అర్హత లేదన్న మంత్రి
- కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉందని వ్యాఖ్య


వివరాలు 2లో..




## ఈదుపురంలో ఉచిత గ్యాస్ అందించి... స్టవ్ వెలిగించి... టీ తయారుచేసి తాగిన చంద్రబాబు

- శ్రీకాకుళం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకానికి శ్రీకారం
- శాంతమ్మ అనే లబ్ధిదారుకు స్వయంగా ఫ్రీ సిలిండర్ అందించిన చంద్రబాబు

వివరాలు 2లో..



## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.7 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

- బ్యాంకాక్ నుంచి వస్తున్న ఇద్దరి వద్ద హైడ్రోపోలిక్ వీడ్‌ను గుర్తించిన అధికారులు
- 7.096 కిలోల డ్రగ్స్ స్వాధీనం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అధికారులు



హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు రూ.7 కోట్ల విలువ చేసే 7.096 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్‌ను హైడ్రోపోలిక్ వీడ్‌గా గుర్తించారు. ఈ డ్రగ్స్‌కు సంబంధించి బ్యాంకాక్ నుంచి

వివరాలు 2లో..

## తెలంగాణకు కొత్త సీఎం రావడం పక్కా... ఇంకెంతో సమయం లేదు



- రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పెద్దల అపాయింట్‌మెంట్ దొరకడం లేదన్న బీజేపీ నేత
- ఏడు నెలలుగా రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని విమర్శ
- కేరళ వెళ్లినప్పుడు ప్రియాంకగాంధీని దూరం నుంచి చూసి వచ్చాడని వ్యాఖ్య

వివరాలు 2లో..

## కేటీఆర్ రాజకీయాలు బంద్ చేసి.. అమెరికా వెళ్లి బాత్ రూంలు కడుక్కో



ప్రస్తుత రాజకీయాలు ఏమాత్రం బాగోలేవని, ఒకానొక దశలో రాజకీయాల నుంచి తప్పుకోవాలని అనుకున్నానని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. 2024, నవంబర్ 1న సంగారెడ్డిలో రఘునందన్ రావు మీడియా తో మాట్లాడుతూ.. రాజకీయాల నుండి తప్పుకోవాలని ఉందని కేటీఆర్ అన్నారు.. మరీ ఆయన రాజకీయాలు మానేస్తానంటే ఎవరూ వద్దన్నారని ప్రశ్నించారు.

వివరాలు 2లో..

# హైదరాబాద్‌లో పొల్యూషన్ పరేషాన్.. సిటీలో రోజురోజుకు పడిపోతోన్న గాలి నాణ్యత

- మొదటి పేజి తరువాయి

లాన్సెట్ ప్లానెట్ హెల్త్ సంస్థ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం హైదరాబాద్‌లో ఒక్క 2023లోనే వాయు కాలుష్యానికి సంబంధించి మరణాల సంఖ్య 1,597గా ఉంది. పొల్యూషన్ వల్ల దీర్ఘకాలిక రోగులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. గుండె, శ్వాసకోశ, మూత్రపిండాలు, కాలేయం, ఇతర దీర్ఘకాలిక జబ్బులు, సమస్యలున్న వారిపై వాయు కాలుష్యం తీవ్ర ప్రభావం చూపనుంది. అప్పర్ రెస్పిరేటరీ సమస్యలు, ముక్కులు కారడం, తుమ్ములు, గొంతు పొడిబారడం, గొంతు నొప్పి వల్ల కేసులు పెరుగుతున్న పరిస్థితి.

**వణుకుతున్న ఢిల్లీ.. పరేషాన్ లో పట్నం**

వాయుకాలుష్యం దేశ, రాష్ట్ర రాజధానులను వణికిస్తోంది. ఇవాళ ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 408 పాయింట్లుగా నమోదు అయ్యింది. హైదరాబాద్ 171 పాయింట్లుగా ఉంది. ముఖ్యంగా న్యూ మలక్ పేటలో ఆందోళనకర స్థాయిలో ఎయిర్ పొల్యూషన్ ఉంటుండం నగర జీవిని కలవర పెడుతోంది. ఇక్కడ 335 పాయింట్ల ఏక్యూఐతో సీవియర్ స్థితికి కాలుష్యం చేరడం ఆందోళన కలిగించే అంశం. నెల రోజులుగా గాలి నాణ్యత పడిపోతోందని ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ సూచిస్తోంది.

నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుండటం.. వాహనాల రద్దీ పెరిగిపోవడం.. పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరించడం వల్లే గాలి నాణ్యత పడిపోతోందని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. అక్టోబర్ 17న హైదరాబాద్ లో గాలి నాణ్యత మంచిగా ఉన్నట్టు గణంకాలు చెబుతున్నాయి. 31 పాయింట్ల ఏక్యూఐ నమోదైంది. దాదాపు పక్షం రోజుల వ్యవధిలో భారీగా మార్పు చెందింది. ఇవాళ ఉదయం 171 పాయింట్లతో నాణ్యత భారీగా పడిపోయింది.
ఏక్యూఐ లెక్కలు ఇవి

# 2025 తర్వాతే జనంలోకి కేసీఆర్..!

- మొదటి పేజి తరువాయి

మ్మెల్సీ కవిత ఎర్రవల్లి ఫాంహౌస్ కు వెళ్లి తండ్రి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత కేసీఆర్ కనిపించడం లేదు. దీనిపై అధికార పక్షం పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. కేసీఆర్ బయటికి రావాలని డిమాండ్ చేసినా ఆయన మాత్రం తొణకలేదు. దీపావళి సందర్భంగా కేటీఆర్ అసలు విషయం బయటపెట్టడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆయన అప్పటి వరకూ ఫాంహౌస్ లోనే కాలం వెళ్లదీస్తారా..? అన్నది హాట్ టాపిక్‌గా మారింది.

**తప్పేం లేదు**

బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ప్రభుత్వానికి కేసీఆర్ సమయం ఇవ్వడంలో తప్పేమి లేదని కేటీఆర్ చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత వచ్చే అసమ్మతి కారణంగానే ఓడిపోయినట్లు ఓటమి గల కారణాన్ని చెప్పారు. ఎన్నికల సమయంలో తప్పు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ప్రజల్లో తప్పుడు ఆశలు రేకెత్తించాయని అన్నారు. నిజం చెప్పాలంటే ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి అంటూ ఏమీ లేదు అని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ.. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు వదిలిపెట్టం అని వార్నింగ్ ఇచ్చారు.

**ప్రతి విషయం స్టడీ చేస్తున్నారు**

ట్విట్టర్ వేదికగా జరిగిన ఆస్క్ కేటీఆర్ క్యాంపెయిన్‌లో ఓ నెటిజన్ 'కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎప్పుడు వస్తారు.. యాక్టివ్‌గా లేకపోవడానికి కారణలేమిటి?'అని కేటీఆర్‌ను అడగగా.. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని బదులిచ్చారు. ప్రతి విషయాన్ని ప్రత్యేకంగా అధ్యయనం చేస్తున్నారని. అన్ని విషయా పార్టీ కార్యక్రమాల విషయంలో తమకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారంటూ సమాధానం ఇచ్చారు. 2025 తర్వాత ప్రజల్లోకి వచ్చి విస్తృతంగా పర్యటిస్తారని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సమయం ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుత రాజకీయాలు ఏమాత్రం బాగోలేవని, ప్రజా జీవితంలో నా కుటుంబ సభ్యులు ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఒకనొక దశలో రాజకీయాల నుంచి తప్పుకోవాలని అనుకున్నానని పేర్కొన్నారు. కానీ, ప్రజల కోసం నిలబడి పోరాడుతున్నానని కేటీఆర్ అన్నారు.

**పాదయాత్ర చేస్త**

కార్యకర్తల ఆకాంక్ష మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ తెలిపారు. ఆస్క్ కేటీఆర్ కార్యక్రమంలో అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ప్రజల పక్షాన కొట్లాడటం తమ బాధ్యతని చెప్పారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం పక్కా అని అన్నారు. అధికారంలోకి రాగానే పార్టీ నేతలపై అక్రమంగా కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కేటీఆర్ రాజకీయాలు బంద్ చేసి.. అమెరికా వెళ్లి బాత్ రూంలు కడుక్కో

- మొదటి పేజి తరువాయి

రాజకీయాలు బంద్ చేసి.. అమెరికా వెళ్లి బాత్ రూంలు కడుక్కో అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాదయాత్ర చేస్తానన్న కేటీఆర్ కామెంట్స్‌పైన రఘునందన్ రావు రియాక్ట్ అయ్యారు. అధికారంలో ఉన్న పదేళ్లు కేటీఆర్ ప్రజలను కలిసే సమయం దొరకలేదు. అధికారం పోగానే పాదయాత్ర చేస్తానంటున్నాడని విమర్శించారు. కేటీఆర్ పాదయాత్ర ప్రజల కోసం కాదని.. డబ్బు, అధికారం, ఫామ్ హౌస్ కోసమన్నారు. కాంగ్రెస్ పాలనతో మీకు పది నెలల్లోనే విసుగొస్తే.. అదే పాలన చేసిన మిమ్మల్ని పదేళ్లు ప్రజలు ఎలా భరించారని నిలదీశారు. మీ నాన్న 10 నెలలుగా ఫామ్ హౌస్ లో ఉన్నారు.. తెలంగాణ ప్రజలకు ఏమైనా నష్టం జరిగిందా అన్న రఘునందన్ రావు.. కేటీఆర్ పాదయాత్ర కాదు.. మోకాళ్ళ యాత్ర చేసిన ప్రజలు విశ్వసించరని ఎద్దేవా చేశారు. కేటీఆర్ కు తన నాన్న, చెల్లె, బావతో పాటు ఎవరిపై నమ్మకం లేదన్నారు. కేటీఆర్ బామ్మర్ది ఫామ్ హౌస్ కేసులో పాలేవో.. నీళ్ళేవో తెలాలంటే సీసీ ఫుటేజ్ బయట పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆడవాళ్లు తాగుతారని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ అంటున్నారు.. తెలంగాణలో ఎక్కడైనా ఆడవాళ్లు తాగుతారా అని ప్రశ్నించారు. దీపావళికి బజార్లలో బాంబులు పేలాయి కానీ పొంగులేటి చెప్పిన కుక్క తోక పటాకులు కూడా పేలలేదని మంత్రి పొంగులేటి కామెంట్స్ పై సెటైర్ వేశారు.

## కుల గణనలో క్యాస్ట్ పేరు తప్పు చెబితే క్రిమినల్ యాక్షన్

- మొదటి పేజి తరువాయి

ఆర్థిక స్థితిగతులు తేలుతాయన్నారు. జనగణన విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని భావిస్తున్నామని.. అందులో భాగంగానే బీసీ కమిషన్ ఛైర్మన్ గా నన్ను, ఇతర సభ్యులను నియమించిందని తెలిపారు. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా మా ముందుకు వచ్చిన విషయాలను ఉన్నదున్నట్లుగా ప్రభుత్వానికి నివేదిస్తామని స్పష్టం చేశారు. కులగణన జరుగుతున్న సమయంలో కులసంఘాలు కీలక పాత్ర పోషించాలని.. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలని పిలుపునిచ్చారు. 80 వేల నుంచి 90 వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారని తెలిపారు. ప్రజల్లో ఎవరెంత శాతమో తెలియాలంటే ప్రజల సహకారం కీలకం. ఈ విషయాన్ని ఎవరూ రాజకీయం చేయవద్దు. అపోహలు, ఆటంకాలు సృష్టించడం మంచిది కాదు. భవిష్యత్తులో ఎవరో ఒకరు ఈ సర్వేను కూడా ఛాలెంజ్ చేస్తారు. అందుకే బీసీలకు నష్టం కలగకుండా గణన పకడ్బందీగా చేయాలి. బీహార్ లాంటి పరిస్థితి ఇక్కడ ఎదురు కాకూడదు. కర్ణాటకలో పదేళ్ల క్రితమే జనగణన చేసినా ఇంత వరకు నివేదిక బయటకు రాలేదు. ఇలాంటి పరిస్థితి రాకుండా సర్వే చేయాలని సీఎంకు సూచించాం. ఇప్పుడు మేం ఏ పార్టీకి చెందిన వాళ్లం కాదు. తాయిలాల కోసం మేము పాకులాడటం లేదు. కోర్టు పట్ల మాకు గౌరవం ఉంది. కోర్టు సూచించినట్లే ముందుకు పోతాం. బీసీ కమిషన్ కు బీసీల ఆర్థిక, సమాజిక స్థితిగతులను అధ్యయనం చేసే అధికారం ఉంది. దీన్ని ఎవరూ అడ్డుకోలేరు. ఒకవేళ కోర్టు అడ్డుకుంటే దాన్ని గౌరవిస్తాం. ఇటీవల కోర్టు ఏం చెప్పిందో మా దృష్టికి రాలేదు. ఆర్డర్ కాపీ మాకు అందలేదు. న్యాయనిపుణల సలహా మేరకు ఈనెల 13 వరకు మా ప్రజాభిప్రాయ సేకరణ నిర్విఘ్నంగా కొనసాగిస్తాం" అని పేర్కొన్నారుప్రజాభిప్రాయ సేకరణలో చాలా రకాల విజ్ఞప్తులు వస్తున్నాయని.. కొన్ని కులాల పేర్లు ఎప్పుడు విననవి కూడా మా దృష్టికి వస్తున్నాయని అన్నారు. చాలా మంది ఒక బీసీ గ్రూపు నుంచి మరో గ్రూపుకు మార్చాలని, ఇంకొందరు ఎస్టీల్లో, మరికొందరు ఎస్సీల్లో చేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. ఇన్నేళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నా మాకు తెలియని ఎన్నో కొత్త విషయాలు మాకు ఇప్పుడు తెలుస్తున్నాయన్నారు. కొన్ని కులాల పేర్లు అవమానకరంగా ఉన్నాయని(పిచ్చకుంట్ల, దొమ్మరి) తమ కులం పేర్లు మార్చమంటున్నారని చెప్పారు. రిజర్వేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా అందరు సహకరించాలన్నారు. గతంలో చేసిన సమగ్ర కుటుంబసర్వే వివరాలు ఎక్కడున్నాయో దేవునికే తెలియాలని.. ఇటీవల సీఎం సమగ్ర కుటుంబ సర్వే వివరాలు అడిగితే అధికారులెవరూ వాటి గురించి సరిగ్గా చెప్పలేదని అన్నారు. తమకు కులం పేరు అవసరం లేదని కూడా కొన్ని విజ్ఞప్తులు వచ్చాయన్నారు. అనాథలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్లు కూడా ఉన్నాయని తెలిపారు. బీసీల సంఖ్య ఎక్కువగా ఉందని తెలితే అగ్రవర్ణ కులాలు కూడా రియలజైతే మన హక్కులు మనకు అందాలని కోరుకునేలా సర్వే ఉండాలన్నారు.

# డ్రగ్స్ తీసుకున్నవారికి.. ఎన్ని రోజుల్లోగా టెస్ట్ చేస్తే దొరికిపోతారు

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ భారీగా పట్టుపడుతున్నాయి. యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరిగింది. పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. అంతేకాదు తెలంగాణ పాలిటిక్స్ లో కూడా మాదకద్రవ్యాలు హాట్ టాపిక్ గా మారాయి. అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలు డ్రగ్ టెస్టులు చేయించుకోవాలని సవాల్, ప్రతి సవాల్ విసురుకుంటున్నారు. కేటీఆర్ బామ్మర్ధి రాజ్ పాకాల ఫామ్ హౌజ్ పార్టీతో పొలిటికల్ లీడర్స్ డ్రగ్స్ తీసుకుంటున్నట్లు ఒకరినొకరు ఆరోపించుకుంటున్నారు. కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు సై అంటే సై అని మీడియా ముందు డ్రగ్ టెస్టుల సవాల్ విసురుకున్నారు. ఈ క్రమంలో అసలు డ్రగ్స్ తీసుకున్న ఎన్ని రోజుల వరకు టెస్ట్ చేస్తే బట్టర్ రిజల్ట్ వస్తాయి? ఎన్ని రకాలుగా డ్రగ్స్ టెస్టులు చేయోచ్చొ ఇప్పుడు చూద్దాం. డ్రగ్స్ టెస్టులు యూరిన్, హేయిర్, లాలాజలం, బ్లడ్, చెమట శాంపిల్స్ సేకరించి చేస్తారు. మద్యం సేవించిన వారికి బ్రీత్ ఎనలేజర్ టెస్ట్ చేస్తే 12- నుంచి 24 గంటల్లో దొరికిపోతారు.

**ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం :**

హెరాయిన్, ఆక్సికోడోన్ వంటి ఓపియాయిడ్లు చివరిసారిగా ఉపయోగించిన తర్వాత 3 రోజుల వరకు మానవ శరీరంలో డిటెక్ట్ చేయవచ్చు.

కొకైన్, మెత్, %ూణఐఎఆ% డ్రగ్స్ దాదాపు 2 లేదా 3 రోజుల వరకు గుర్తించవచ్చు.

బెంజోడియాజిపైన్స్, %వీణహీూ% వాడిన వారి యూరిన్ లో 4 రోజుల వరకు గుర్తించవచ్చు.

గంజాయి శరీరంలో కొంచెం ఎక్కువసేపు ఉంటుంది. చివరి ఉపయోగం తర్వాత 7రోజుల వరకు టెస్ట్ చేస్తే పాజిటివ్ వస్తుంది.



ఇది తీసుకుంటే 24 రోజుల వరకు పాజిటీవ్ రిజల్ట్స్ వస్తాయి.

%ూజూ%(ఫెన్సైక్లిడిన్):
దీన్ని ఏంజెల్ డస్ట్ అని కూడా పిలుస్తారు. రోజువారీ వినియోగించే వారిలో ఈ టెస్ట్ 2-7 రోజుల వరకు ఫలితాన్ని చూపిస్తోంది. నెలలు, సంవత్సరాలుగా తీసుకునే వారికి డ్రగ్ తీసుకోవటం మానేసిన 30 రోజుల దాకా పాజిటివ్ రిజల్ట్స్ వస్తాయి.

కొకైన్ తీసుకున్న 3 రోజుల్లోగా ఆ వ్యక్తికి టెస్ట్ చేయాలి.

బార్బిట్యురేట్స్, ప్రిస్క్రిప్షన్ డ్రగ్స్ సాధారణంగా చివరి వాడకం నుంచి 3 వారాల వరకు మూత్రంలో గుర్తించబడుతుంది.

**గంజాయి:**

డ్రగ్స్ చాలా రకాలు ఉంటాయి. కానీ ఇప్పుడు గంజాయి విరివిగా పట్టుపబడుతుంది. గంజాయి తీసుకునే వారిన మూడు కేటగిరీలుగా వర్గీకరిస్తారు. నార్మల్ యూజ్, డైలీ యూజ్, లాంగ్ టర్మ్ యూజ్ ఇలా డివైడ్ చేసి.. ఎప్పుడో ఓసారి తీసుకుంటే.. గంజాయి తీసుకున్న రోజు నుంచి 3 రోజుల మధ్యలో టెస్ట్ చేస్తే రిజల్ట్ వస్తోంది. రోజూ గంజాయి తీసుకునే వారికి మానేశాక.. 5 నుంచి 10రోజులు మధ్యలో డ్రగ్ టెస్ట్ చేస్తే పాజిటివ్ వస్తుంది. కొన్ని నెలలుగా తీసుకుంటున్న వారికి అది మానేశాక 30 రోజుల వరకు టెస్ట్ చేసినా పాజిటివ్ వస్తోంది.

**మెథాంఫేటమిన్:**

డ్రగ్ అవశేశాలు 2-4 రోజులు వరకు శరీరంలో ఉంటాయి.

%చీశీవ% : ఏ డ్రగ్స్ తీసుకున్నా.. హేయిర్ (వెంట్రుకల నుంచి శాంపిల్స్) ఫొలికల్ టెస్ట్ చేస్తే 3 నెలల వరకు గుర్తించవచ్చు.

**క్రోమోటో గ్రఫీ టెస్ట్**

క్రోమోటో గ్రఫీ ద్వారా కూడా డ్రగ్స్ వినియోగాన్ని గుర్తించవచ్చు. బ్లడ్ శాంపిల్ తో దీన్ని ఈ టెస్ట్ చేస్తారు. క్రోమోటోగ్రఫీ అంటే మిక్సిడ్ కెమికల్స్ విభజించే ప్రక్రియ. ఏదైనా మిశ్రమంలో మరో రసాయనం కలిస్తే దాన్ని తెలుసుకునేందుకు ఇథనాల్ ఉపయోగిస్తారు. సూక్ష్మమిశ్రమాన్ని కూడా ఈ క్రోమోటోగ్రఫీ ఇట్టే పసిగట్టేస్తుంది. బ్లడ్‌లో మరో కెమికల్ రవ్వంత కలిసినా క్రోమోటోగ్రఫిలో ఉపయోగించే పేపర్ గ్రీన్ కలర్‌గా మారుతుంది. వెంటనే అప్పుడు డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారిస్తారు. నెలలు, సంవత్సరాలు క్రితం డ్రగ్స్ తీసుకున్నా.. కనిపెట్టేస్తోంది. ఈ టెస్టుకు అయ్యే ఖర్చు ఎక్కువ. క్రోమోటో గ్రఫీ టెస్ట్ చేయించోవాలంటే కోర్టు అనుమతి పక్కా.

## ఈదుపురంలో ఉచిత గ్యాస్ అందించి... స్టవ్ వెలిగించి... టీ తయారుచేసి తాగిన చంద్రబాబు

ఏపీలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో కీలకమైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి నేడు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ శ్రీకాకుళం జిల్లా ఈదుపురంలో జరిగిన కార్యక్రమంలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించారు. లబ్ధిదారు శాంతమ్మ ఇంటికెళ్లి స్వయంగా ఫ్రీ గ్యాస్ సిలిండర్ అందించారు. అంతేకాదు, ఉచిత సిలిండర్ ను బిగించి, స్టవ్ కూడా వెలిగించారు. చంద్రబాబు అంతటితో ఆగలేదు... తానే టీ తయారుచేసి తాగారు. ఈదుపురం పర్యటన సందర్భంగా చంద్రబాబు ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఈ సభకు హాజరయ్యారు.

## వైసీపీ మునిగిపోయిన నావ.. దోచుకున్న ఆస్తులను కాపాడుకునేందుకే జగన్ ఆరాటం

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మో హన్ రెడ్డిపై టీడీపీ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. దోచుకున్న ఆస్తులు కాపాడుకు నేందుకే జగన్ తాపత్రయం పడుతున్నారని దుయ్యబట్టారు. ఇక వైసీపీ మునిగిపోయిన నావ అని, ఒకరిద్దరు కూడా ఆ పార్టీలో మిగలడం కష్టమని ఎద్దేవా చేశారు. వాలంటీర్లు లేకుండా పింఛన్ల పంపిణీ సాధ్యం కాదన్న వైసీపీ నేతలు ఇప్పుడు ఏం అంటారని ప్రశ్నించారు. వైజాగ్‌లోని తన నివాసంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధ్వాన రోడ్లపై దృష్టిసారించాం. అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నాం. భవిష్యత్తులో అన్న క్యాంటీన్లలో ఫ్రీగా భోజనం పెట్టాలనే ఆలోచన ఉంది. స్టీల్‌ప్లాంట్ అంశంలో చిత్తశుద్ధితో ఉన్నాం. విశాఖపట్నంకు మరిన్ని ఐటీ కంపెనీలు వచ్చేలా మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు అని గంటా శ్రీనివాసరావు తెలిపారు.

## సంక్రాంతిలోపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సంక్రాంతి పండుగలోపు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే పెన్షన్లను పెంచామని, ఈరోజు నుంచి దీపం పథకం ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఎన్నో పరిశ్రమలు తీసుకువస్తున్నామన్నారు.

**జగన్‌పై ఆగ్రహం**

వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తల్లికి, సొంత చెల్లికి న్యాయం చేయలేని జగన్‌కు తమ ప్రభుత్వంపై పోరాడే నైతిక హక్కు లేదన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఆయనకు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. ఇక ఆయన మాటలు జగన్ ఏం నమ్ముతారన్నారు.కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉందని వ్యాఖ్యానించారు. రెండు రోజులు ఏపీలో, ఐదు రోజులు బెంగళూరు ప్యాలెస్‌లో ఉండే జగన్‌కు ప్రజల గురించి ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ఆయన ఏదేదో ఊహించుకొని మాట్లాడుతున్నారని విమర్శించారు.

## అరాచకశక్తులు జనసేనలో చేరాయి... పవన్ కల్యాణ్‌తో మాట్లాడుతా

ఇటీవల కొన్ని అరాచక శక్తులు జనసేన పార్టీలో చేరాయని, ఈ అంశంపై తాను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో మాట్లాడుతానని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. నియోజకవర్గంలో టీడీపీ, జనసేన నేతల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ... రాజకీయ పబ్బం గడుపుకోవడానికి సదరు అరాచక శక్తులు జనసేనలో చేరాయని ఆరోపించారు. జనసేనలో చేరినవాళ్లు సైలెంట్‌గా ఉంటే మంచిదని హితవు పలికారు. పెన్షన్ల పంపిణీతో వారికి ఏం సంబంధం ఉంటుందని ప్రశ్నించారు. జనసేనలో చేరిన వారు గ్రామాల్లో గొడవలు సృష్టించే పద్ధతిని వీడాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో కూటమి ఓటమికి ప్రయత్నాలు చేసినవారు ఇప్పుడు జనసేనలో చేరి అధికారం చెలాయిస్తామంటే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ విషయమై తాను ఆ పార్టీ అధినాయకత్వంతో మాట్లాడుతానన్నారు.వైసీపీ వాళ్లు జనసేనలో చేరి... ఆ పార్టీ కండువాతో ఇబ్బందులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. భౌతిక దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అరాచకశక్తులు జనసేనలో చేరి దాడులు చేయడం దారుణమన్నారు. పైడిచింతలపాడులో జరిగిన ఘటనను జనసేనాని దృష్టికి తీసుకువెళతానన్నారు.

**ఏం జరిగింది?**

దెందులూరు నియోజకవర్గం పైడిచింతలపాడులో ఇటీవల పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక సర్పంచ్ వర్గానికి చెందిన టీడీపీ నేతలను పిలువకుండానే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది టీడీపీ, జనసేన మధ్య స్థానికంగా వివాదానికి దారితీసింది. పరస్పరం దాడి చేసుకోగా... ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణకు కొత్త సీఎం రావడం పక్కా... ఇంకెంతో సమయం లేదు

తెలంగాణ బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. త్వరలో తెలంగాణకు కొత్త సీఎం వస్తాడని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పెద్దల అపాయింట్‌మెంట్ దొరకడం లేదన్నారు. ఏడు నెలలుగా రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. కేరళ వెళ్లినప్పుడు కూడా ప్రియాంక గాంధీ ఆయనకు నో చెప్పారన్నారు. ఆమెను దూరం నుంచి చూసి వచ్చాడని ఎద్దేవా చేశారు.మూసీ ప్రాజెక్టు వ్యయాన్ని మూడు రెట్లు పెంచారని ఆరోపించారు. ఇందులో అవినీతి దాగి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకపక్ష ధోరణితో ముందుకు సాగుతున్నారని, దీనిని మంత్రులు అంగీకరించడం లేదన్నారు. వచ్చే జూన్ నుంచి డిసెంబర్ లోపు తెలంగాణలో కొత్త సీఎం రావడం ఖాయమన్నారు. తాను అన్నీ నిశితంగా పరిశీలించాకే మాట్లాడతానని వెల్లడించారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.7 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

వచ్చిన ఇద్దరిని అరెస్ట్ చేశారు. వీరిద్దరి లగేజీని తనిఖీ చేసిన సమయంలో అనుమానం వచ్చిన అధికారులు... క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. 13 కెల్లాగ్స్ ప్యాకెట్లలో ఈ డ్రగ్స్‌ను గుర్తించారు. నిందితులపై 1985 ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేదల ఆకలి తీర్చిన అమ్మ ఇందిరమ్మ

## ఇందిరా గాంధీ 40 వర్ధంతి. చిత్రపటానికి నివాళులు




**నవంబర్ 01 ( సి.కె న్యూస్) చేగుంట** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 40వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు
అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ 40వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ముత్తంగి భూమయ్య, ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, చాట్లపల్లి బాల గౌడ్,ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, సేవాదళ్ మండల అధ్యక్షుడు పాతూరి భూపాల్ రెడ్డి, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లె అనిల్,తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు బాల్తే వెంకటేషం, తాళ్ల అంజాగౌడ్ , అబ్బుల మమ్ము గౌడ్,అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు కూతురి చందు, భూంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, తాళ్లపల్లి గ్రామ అధ్యక్షుడు వేల్పుల యాదగిరి ముదిరాజ్, చిట్టాపూర్ గ్రామ అధ్యక్షుడు రెడ్డి బాల నర్సింలు, మంతూరి బాబు,సిద్ధిని రాజు, ఎదురు బాలరాజు, పర్స జై, జంగి బిక్షపతి, జీడిపల్లి రమేష్, నగరం నారా గౌడ్, ఉద్ధమారి నవీన్,కడవెరుగు నగేష్, మండల నరసింహులు, బుల్లు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ జానకిరామ్ ను సత్కరించిన ఫాస్టర్ బెన్నీ శ్రీలత






**నవంబర్ 01 చేగుంట (సి కె న్యూస్ )** డాక్టర్ జానకిరామ్ ను ఘనంగా సన్మానించిన క్రైస్తవ సోదర సోదరీమణులు పోతరాజుపల్లి పిలదెల్ఫియా ప్రార్థన మందిరంలో ముగిసిన ఉపవాస దీక్షలు మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతారాజుపల్లిలోని పిలదేల్ఫియా చర్చిలో డాక్టరేట్ పట్టా పొందిన జానకిరామ్ ని ఫాస్టర్ బెన్నీ శ్రీలత లు, క్రైస్తవ సోదర సోదరీమణులు ఘనంగా సన్మానించి సత్కరించారు.
ఈ సందర్భంగా ఫాస్టర్ బెన్నీ శ్రీలత లు మాట్లాడుతూ డాక్టర్ జానకిరామ్ ని ఆ ఏసు క్రీస్తు దేవుడు చల్లగా చూడాలని, వారి కుటుంబాన్ని, వృత్తిని, వ్యాపారాన్ని వృద్ధి చెంది సమాజంలో ఒక గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకునేలా దీవించు తండ్రి అని ఏసు ప్రభువు కీర్తించి దేవుని వ్యాఖ్యం చదివి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పోతరాజుపల్లి లోని పిలదెల్ఫియ ప్రార్థన మందిరంలో గురువారం నిర్వహించిన 40 రోజుల ఉపవాస దీక్షలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ జాయ్ చేరి యాన్ హాజరై ప్రత్యేక దీవెనలు ఇచ్చి ఆశీర్వాద సందేశం ఇచ్చారు. అనంతరం డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ దైవారాధనలో ప్రభువు బిడ్డలు 40 రోజుల పాటు ఏసు క్రీస్తు ను స్తుతిస్తూ కర్ణ కఠోరంగా ఉపవాస దీక్షలు చేసి దేవునితో సహవాసం చేసి దివించబడ్డారని పేర్కొన్నారు. ఏసు ప్రభువును కీర్తించి దేవుని ఆజ్ఞ ప్రకారం నిత్య నూతన ఉత్తేజం కోసం సపర్యలు చేస్తూ అలరించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్య రాజ్, కడిమే మోజెస్, దైవజనులు పాస్టర్ ఎస్ బెన్నీ. శ్రీలత, కే మోజెస్ సార్, పోలమూరి మోజెస్, కే ఎన్ సామ్యూల్ రాజు, లూకా, సామ్యూల్, ఇమ్మానియేల్, సామ్యూల్, లాజరు, శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్య రాజ్, కౌన్సిలర్ దుర్గారెడ్డి, ఎలీషా రావు, నాగరాజ్, శంకర్, పిలదెల్ఫియా ప్రార్థన మందిరం ఫాస్టర్ బెన్నీ, శ్రీలత లతో పాటు బ్రదర్ కుమార్, ప్రభాకర్, లక్ష్మణ్, ప్రవీణ్, ఏసుదాస్, విజయ్ కుమార్, సుబ్బారావు, నరేష్, హెూసన్నా, ప్రదీప్, అనంతరావు, సాయి, శేఖర్, వినయ్, రమేష్, డేవిడ్, మహేష్, శ్రీశైలం, సిస్టర్స్ సుశీలమ్మ, ఇందిరమ్మ, పుణ్యవతి, మహేశ్వరి, లక్ష్మి, సమాధానం, మరియమ్మ, సుసన్న, రజిత, లక్ష్మి, కృప జ్యోతి, విజయ, శోభ, ఎలమంద తదితరులు పాల్గొనీ డాక్టరేట్ పట్టా పొందిన లయన్ డాక్టర్ జానకిరామ్ ని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా అనేక పెద్దలు, అనేక దైవజనులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం

**నవంబర్ మూడవ తేదిన ఆదిభట్లలో జరిగే 1ప్లీనరీ గురించి పత్రికా విలేకరుల సమావేశం**



**సి కే న్యూస్ షాద్ నగర్ :నవంబర్ 1:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజ్య స్థాపన కోసం ఈ తెలంగాణ రాష్ట్రంలో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కేంద్రంగా గత సంవత్సరము పురుడు పోసుకుంది పార్టీ ప్రారంభించి సంవత్సరమైన సందర్భంగా పార్టీ మొదటి ప్లీనరీ ఏర్పాటు చేస్తుంది ఈ తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల, హక్కుల కోసం ఐదు గ్యారంటీలను రూపొందించడం జరిగింది ఈ పాలక ప్రభుత్వానికి ఈ ఐదు గ్యారంటీలు అమలు చేసే ధైర్యం ఉందా అని ధర్మ సమాజ్ పార్టీ ప్రశ్నిస్తుంది తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మందికి రాజ్యాధికారం ద్వారానే వాళ్లకు అందుకోసం పార్టీ నిర్వహించే ఈ కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాఘవేందర్ ముదిరాజ్,రాష్ట్ర నాయకులు మంచాల బిక్షపతి, జిల్లా కన్వీనర్ గంట్లవెల్లి రాకేష్, కో కన్వీనర్లు హా హమ్మద్ పాషా, నరసింహ, లాలయ్య ముదిరాజ్, జిల్లా నాయకులు చిల్కమర్రి రాజు, పెంటయ్య మీడియా ఇంచార్జ్ నరేష్, నాయకులు డప్పు రవీందర్, చెన్నయ్య, సంజీవ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురైన వ్యక్తి చికిత్స పొందుతు మృతి..

**వెలిజర్ల గ్రామ వెంకటేశ్వర హేచరీస్ లో ఘటన..**



**సి కె న్యూస్ షాద్ నగర్: నవంబర్ 1** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలో వెలిజర్ల గ్రామ పరిధిలోని వెంకటేశ్వర హ్యాచరీస్ లో గత రెండురోజుల క్రితం చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి కరెంట్ రిపేర్ చేస్తుండగా కరెంట్ షాక్ గురైనాడు వెంటనే తోటి కార్మికులు హుటిన హుటిన ఆసుపత్రికి తరలించగా రెండు రోజుల నుండి హైదరాబాద్ సనత్ నగర్ ఈ ఎస్ ఐ హాస్పిటల్లో చికిత్స పొందుతూ కొద్ది సేపటి క్రితం చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. చంద్రశేఖర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా హ్యాచరీస్ లో పని చేస్తు జీవనం సాగిస్తున్నాడు.

# ఆనందోత్సవాల నడుమ ఘనంగా విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ 21వ వార్షికోత్సవం.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 01,**మణుగూరు ఏరియా విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ 21వ వార్షికోత్సవం గురువారం మూడు షిఫ్ట్ లలో స్థానిక జిఎం కార్యాలయ సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్ మరియు వ్యవస్థాపకులు అతిథులు ఆహ్వానితుల ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఆధ్వర్యంలో ఆనందోత్సవాల నడుమ కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు. ప్రైవేట్ సీనియర్ సెక్యూరిటీ గార్డుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏరియా సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆస్తుల పరి రక్షణే ధ్యేయంగా గార్డులు పనిచేయాలని విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన పలు సూచనలు చేశారు, అదేవిధంగా ఆర్థిక అవసరాలు తీర్చేందుకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ని ఏర్పాటు చేసుకోవాలని అందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ 21 సంవత్సరాల క్రితం యువతకు ఉపాధి కల్పించాలని, యువత ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలనే సంకల్పంతో విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీగా నామకరణం చేయడం జరిగిందన్నారు. నాటి ఏరియా జిఎం జే వి దత్తాత్రేయులు, పర్సనల్ మేనేజర్ వి ఎస్ ఆర్ మూర్తి ప్రోత్సాహంతో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ బానయ్య సహకారంతో తను మరియు సెక్యూరిటీ గార్డు సామాజిక కార్యకర్త మిస్టర్ సింగరేణి అవార్డు గ్రహీత నాగమల్లేశ్వర రావు కలిసి, స్థానిక జర్నలిస్టులు గణాశంకర పూజారి, బైరి శ్రీనివాస్, పాక వెంకటేశ్వర్లు (పివి) గార్ల తోడ్పాటుతో స్థానిక సింగరేణి కార్మికుల పిల్లలు, నిర్వాసిత ప్రభావిత స్థానిక యువకులతో బుధవారం ఆవిర్భవించిన విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ తొలుత సింగరేణి ఆధ్వర్యంలో గనుల వద్ద అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సింగరేణి కార్మికుల సంపూర్ణ అక్షరాస్యత "చదువుకుందాం రండి"కార్యక్రమంలో విశ్వాస్ సొసైటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించారని మణుగూరు సమీప మరియు నిర్వాసిత గ్రామాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలు ఏరియాలోని ఎస్టీ హెూమ్ సింగరేణి స్కూల్ మరియు ఇతర పాఠశాలలో నిర్వహించిన పలు సామాజిక సేవా మరియు శ్రమదానం లాంటి వినూత్న కార్యక్రమాలలో కూడా యూత్ సభ్యులు పాల్గొని పలువురి ప్రశంసలు అందుకున్నారని వీరి సేవలను గుర్తించిన అనంతరం సింగరేణి యాజమాన్యం యువతను సన్మార్గం వైపు ప్రోత్సహించాలని తలంపుతో తొలి విడతలో పాతిక మంది యువకులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు గా ఉపాధి కల్పించారని అలా ఉపాధి సామాజిక సేవతో పురుడు పోసుకున్న విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్సుగా (వి ఎస్ ఎఫ్) గా రూపాంతరం చెంది సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణ ధ్యేయంగా దొంగతనాల నివారణలో ప్రైవేటు గార్డుల తో అన్నదమ్ముల కలిసిమెలిసి తమ వంతు కర్తవ్యంతో పనిచేస్తూ అధికారుల మన్ననలు పొందుతూ నేడు నూట ఎనభై మందికి పైగా ఉపాధి పొందుతూ తమ కుటుంబాలను పోషించు కుంటున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగ నిర్వహణలో భాగంగా సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణలో తమ వంతు కర్తవ్యాన్ని మరువ వద్దన్నారు. విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇదే స్ఫూర్తితో కలిసి పర్మినెంట్ గార్డులతో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి పనిచేయాలని అందరూ ఐక్యంగా ఉండాలని క్రమశిక్షణ తో పని చేయాలని ఆయన తమ ప్రసంగంలో ఆకాంక్షించారు. ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు ప్రాతినిధ్య నాయకులతో పాటు అన్ని సంఘాలతో కలిసి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అనేకమంది ఉన్నత విద్యావంతులు ఉన్నారని ప్రైవేటు సెక్యూరిటీ గార్డు ఉద్యోగం తొలిమెట్టుగా భావించి ఇంకా మెరుగైన ఉన్నతికి పాటుపడాలని కోరారు. తమ పిల్లని బాగా చదివించాలని అన్నారు. నాటి అనుబంధాన్ని గుర్తు చేసుకునే విధంగా చక్కని కార్యక్రమం ఏర్పాటుచేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు.గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘ నాయకులు ఏ సురేందర్, బి జయరాజులు మాట్లాడుతూ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని మెరుగైన వేతనాలు, సంక్షేమం అందే విధంగా ప్రయత్నాలు చేస్తామని సభలో హామీ ఇచ్చారు. ముఖ్య అతిథులు కట్ల శ్రీనివాస్ కి మరియు వ్యవస్థాపకులు ఇటీవల సేవా రత్న జాతీయ అవార్డు అందుకున్న నా సర్ పాషా కి శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.పరస్పరం ఆవిర్భావ, దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు ఏ సురేందర్, ఎస్ కుమారస్వామి, ప్రాతినిధ్య సంఘం ఏరియా నాయకులు, బి జయరాజు,కె ఎస్ బాబు,ఎం కిరణ్,ఎం ఎన్,రెడ్డి, ఐ ఎఫ్ టి యు నాయకులు ఆంగోత్ మంగీలాల్ జూనియర్ ఇన్స్ట్రక్టర్ రాజనర్సు జగన్ నాయక్,సింగరేణి పర్మినెంట్ గార్డులు జమేదార్ దశరథం, రాంబాబు, షద్రక్ బాబు, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు రామ్ అవతార్ తార్, డి సుధాకర్, ఎస్.కె రబ్బాని, గార్డులు సుధీర్, యగ్గడి ప్రభాకర్,కే రాజేష్, కే భరత్, వెంకటస్వామి, ఎండి ఖాసిం, పి వీరబాబు,డి వీరబాబు, శ్రీనివాస్,బి నరేష్, సాయిరాం, పి రమేష్, అల్లా భక్షు, వంశీ, సంతోష్, చాంద్ పాషా, రంగారెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.






**సీకే న్యూస్ నవంబర్ 1 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మసాగర్ శాఖ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ధాన్యం కొనుగోలు ధర్మకాంట వద్దకెళ్లి, రిబ్బన్ కటింగ్, టెంకాయనుగొట్టి కొనుగోలు కేంద్రంలో ప్రారంభించినారు.
స్థానిక ధర్మసాగర్ లో శుక్రవారం కడియం శ్రీహరి రైతుల నిర్దేశించి మాట్లాడుతూ,రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం, రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని , రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి. ధాన్యం ఏ గ్రేడ్ 2,320, బీ గ్రేడ్ 2,300, సన్నరకానికి అదనంగా 500 బోనస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తదని, రైతులందరూ ఈ
అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి , రైతులకు 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుంది. గత ప్రభుత్వాలు ప్రభుత్వపరంగా రావాల్సిన సబ్సిడీలను అందించలేదు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలాతీయించింది. ఓ వైపు బీఆర్ ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే, మరో వైపు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసింది. రాబోయే డిసెంబర్ లో 31 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని రైతులు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలి. 2 లక్షల పైన పంట రుణాలు తీసుకున్న వారికి, రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానికి కావలసిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందన్నారు. కడియం శ్రీహరి మార్క్ కనిపించే విధంగా నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాన్నన్నారు. ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడా కూడా కుల గణన జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలకి న్యాయం జరగాలనే అలోచనతో కుల గణన చేయాలని చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. నవంబర్ 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో కుల గణన జరగబోతుందని , సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాది అనేక రంగాల పై సర్వే జరుగుతుందనీ ఈ సర్వే ప్రతి ఒక్కరికి ఉపయోగ పడుతుంది . రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ వర్గాలకు చెందాలనే అంశాలు సర్వే ప్రకారం నిర్ధారణ చేయబడుతుందని . ఈ సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ యాదకుమార్, డిసిఓ, ఎంపీడీవో, తహసిల్దార్, పిఎసిఎస్ డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, బొడ్డు వాసుదేవ్ మాజీ ఎంపీపీలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో ఈ నెల 17 న జరిగే మాల ఉద్యోగుల, మాల ఉపకులాల సభను జయప్రదం చేయండి.

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ , కో కన్వీనర్ అల్లాడి పాలరాజ్ దామళ్ల సత్యం.
- మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి.
- మాల ఉద్యోగులు మాల ఉప కులాలు మాల ప్రజాప్రతినిధులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 01,**భద్రాచలం పట్టణ అధ్యక్షులు దేగల శివ అధ్వర్యంలో భద్రాచలం ఆదర్శనగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కన్వీనర్ కో కన్వీనర్ ,అల్లాడి పౌలరాజ్ ,సత్యం మట్లడుతూ నవంబర్ 17 న ఆదివారం ఖమ్మం లో మాల ఉద్యోగుల, మాల ఉపకులాల, రిటైర్డ్ , కాంట్రాక్టు మరియు అవుట్సోర్సింగ్, ప్రైవేట్ ఉద్యోగుల సమావేశం ఖమ్మంలో ఈ నెల 17 న జరుగుతుందని, దీనికి మాల ఆత్మీయ సమ్మేళనాల రాష్ట్ర టీమ్ ( తెలంగాణ మాల ఉద్యోగులు ) నాయకులు మరియు ఎమ్మెల్యే గడ్డం వివేక వెంకటస్వామి , కే ఆర్, నాగరాజు ఎమ్మెల్యే , తదితర ఖమ్మం జిల్లా మన ఎమ్మెల్యేలు కూడా హాజరవుతారని మాల ఆత్మీయ సమ్మేళనాల రాష్ట్ర వైస్ చైర్మన్ పల్లా. రాజశేఖర్ , ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం ల ఆదేశాలమేరకు ,ఖమ్మం జిల్లా మాల ఉద్యోగుల బాధ్యులు టీమ్ బాధ్యులు నాయకులు అందరూ కలసి ఈ సందర్భంగా మాల ఉద్యోగులు అన్ని డిపార్ట్మెంట్ల వారీగా ఉద్యోగులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని, డిపార్ట్మెంట్స్ వారీగా ఎంతమంది ఉన్నారు ఎంతమంది ఈ మన సమావేశానికి హాజరవుతారు, ఏ విధంగా విజయవంతం చేస్తారు అనే విషయాన్ని చర్చించుకొని ముందుగా సమాచారం అందజేయాలని కోరరు.
రెండవ శనివారం వరకు ఈ అన్ని డిపార్ట్మెంట్లు సమావేశాలు జరుపుకొని డిపార్ట్మెంట్ కు ఒక ఐదుగురు బాధ్యుల పేర్లు, ఖమ్మం టీమ్ కు మరియు సత్తుపల్లి నియోజకవర్గం వారు సత్తుపల్లి టీమ్ , కొత్తగూడెం, మణుగూరు, పాల్వంచ, భద్రాచలం లో ఉన్న ఉద్యోగులు , నాయకులు ప్రచారం చేసి వందలది మంది నీ కదిలించి 17 న ఖమ్మం లో జరిగే మాల సభ ను విజయవంతం చేయాలని భద్రాచలం నుండి పిలుపు నిస్తున్నాం , మరియు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యోగులందరినీ హాజరు పరచాలి. చాలా క్రమశిక్షణ గా ఈ యొక్క మీటింగ్ ని సక్సెస్ చేయవలసినదిగా మనవి. మన మాల జాతి ఐక్యత మరియు మనకు జరుగుతున్న అన్యాయము భవిష్యత్ ప్రణాళికలు ఇవి అన్ని మీరు ఇప్పుడు చూపే శ్రద్ధ పై ఆధారపడి ఉంటాయి. దయచేసి ప్రతి ఒక ఉద్యోగి మీ డిపార్ట్మెంట్ల వారీగా మన ఉద్యోగులను లెక్క తీయవలసి నదిగా మనవి. మరియు ఈ ఆత్మీయ సమ్మేళనానికి వారందరిని తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరుతున్నాము, త్వరలో మన "సన్నాక సమావేశం" జరుగుతుంది బాధ్యులు లేదా సహబాద్యులను ఈ సమావేశానికి పంపించగలరు. ఏ డిపార్ట్మెంటు గైరు హాజరు కావడానికి వీలు లేదు 17 సభను విజయవంతం చేయవలసిందిగా కోరినారు ఈ సమావేశంలో అల్లాడి పౌల్రాజ్ , దామళ్ల సత్యం,దేగల వంశీ,శివ , పద్మారావు, మనోజ్,కల్యాణ్,కుమార్, భద్రాచలం మాల మహానాడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాలు సాధిద్దాం

● సిపిఐ ఎంఎల్ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,
● సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ







**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 01,** భారత విప్లవద్యమంలో భూమి,భుక్తి,విముక్తికై ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాల వెలుగులో ప్రయాణించాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. ఇల్లందు పట్టణంలో శుక్రవారం సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజస్థాన్ లో పోలీస్ బూటకపు ఎన్కౌంటర్ లో అమరుడైన పగడాల వెంకన్న స్తూపం వద్ద అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అధ్యక్షత వహించగా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గడిచిన 50 ఏళ్ల కాలంలో సొంత జీవితాలను వదిలిపెట్టి కష్టాలు,కన్నీళ్లు భరిస్తూ జైలు,నిర్బంధాలను ఎదుర్కొని పీడిత ప్రజలపక్షాన నిలబడి కొట్లాడిన విప్లవకారులను దొరలు, భూస్వాములు, గుండాలు హతమార్చారని అంతే కాకుండా పోలీస్ బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో వందలాదిమంది విప్లవ కారులను పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే రాజకీయాల ఆధీనంలో ఆయుధాలను ఎత్తిపెట్టి ఆత్మరక్షణ పోరాటం కొనసాగించిన కాచినపల్లి అమరవీరులు, ముస్మీ అమరవీరులు, గొందిగూడెంలో బత్తుల వెంకటేశ్వరరావు, చీకటి గండ్ల అడవిలో నీలం రామచంద్రయ్య,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,దొరన్న,లడాయి గడ్డలో ఎల్లన్న, రోళ్లగడ్డలో లింగన్న, మురళి, బక్క చింతలపల్లి లో గణేష్, వీసం బాటన్న, రాయల చంద్రశేఖర్, గుండాల చేతిలో బొర్ర వీరాస్వామి,పాపన్న, ధనుంజయ,తుమ్మలపల్లి హనుమంతరావు, గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు, బిక్కు మియా, చంద మంగయ్య,సింగ్ సత్యనారాయణ, బండారి శ్రీను ఎర్రమళ్ళ ఎర్రయ్య,తుడుం రామయ్య, ముక్తి బిక్షం,బాబు,సజ్జ వీర బ్రహ్మం పొదెం నరసయ్య,పులుసు వెంకన్న,అసువులు బసారని తెలిపారు. ఆదివాసీ దళిత పీడిత వర్గాలను చైతన్యం చేసేందుకు కళారంగానికి అంకితమై తమ రక్తాన్ని రంగరించి కళా నైపుణ్యంతో అక్షర యుద్ధాన్ని చేసిన ఏనుగుల వెంకన్న,కాంపాటి చంద్రం, కోడి శ్రీరాములు స్ఫూర్తితో కళాకారులు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ ఉద్యమంలో అనారోగ్యంతో గండి యాదన్న,పోట్ల కృష్ణమూర్తి,ముక్తార్ పాష,చింతా పంతులు, పాయం లక్ష్మయ్య,జలీల్, ఈసం భద్రన్న,చీమల నర్సయ్య,బొర్ర ముత్తయ్య,ఎల్ విశ్వనాధం, ఏనుగుల రాంబాబు,జడ మల్లయ్య, కోండ్రు భద్రయ్య, సంతోష్ (మొడి తోగు),చంద్రక్క, వర్స సూరన్న,పెద్ద బోయిన వెంకన్న,కొండ కాశీం లాంటి అనేకమంది విప్లవకారులు విప్లవాన్ని ఆకాంక్షించి విప్లవ బాటలో ప్రయాణించి అమరత్వం పొందారని తెలిపారు. విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల బాటలో ప్రయాణించి ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,టీ యూ సి ఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పట్టణ నాయకులు శేషయ్య, పిల్లి మల్లేష్ కొత్తపల్లి రఘు వేముల గురునాథం కూనూరి వీరన్న, ఎస్ డి రంజాన్ హమాలీ అధ్యక్షులు ఎలేందర్, భాజ్య, శీను, బెండపూడి రామారావు, సంపత్ మహేష్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# చందాయిపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన నందిని రాష్ట్రస్థాయి కబడ్డీ కి ఎంపిక

**నవంబర్ 01 చేగుంట (సి కె న్యూస్)**



చేగుంట: చేగుంట మండల్ చందాయిపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన నందిని సోమవారం నాడు సిద్దిపేటలో జరిగిన అండర్ 17 గర్ల్స్ విభాగంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ ఎంపికైనట్లు చందాయిపేట ఫిజికల్ డైరెక్టర్ శంకర్ తెలిపారు. నందిని పలువురు అభినందించారు,ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేట ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, తాజా మాజీ ఉపసర్పంచ్ కొందూరి సంతోష్ కుమార్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సంతోష,ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, వరాల నర్సింలు, సిద్ది రాములు, గిరిదర్, వీణ, అజిత, తదితరులు పాల్గొన్నారు

# మరణించిన వ్యక్తి కుటుంబానికి సాహాయం అందించిన సేవ దాత అయిత పరంజ్యోతి





**నవంబర్ 01 ( సి కే న్యూస్)** :చేగుంట : చేగుంట మండల కేంద్రంలో ఎర్ర దుర్గవ్వ అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకొన్న చేగుంట కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆపద్బాంధవుడు, అయిత పరంజ్యోతి, వారి కుటుంబాన్ని పరామర్శించి వారికీ తనవంతు సహాయం 5,000 వేల ఆర్థిక సహాయం అందించారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ సేవాదాత, అయిత పరంజ్యోతి, సిరిగోజి సత్యనారాయణ, సోమ వెంకటేష్ బుర్ర చంద్రయ్య , బక్క మైసయ్య, యాదగిరి, నర్సింలు, దశరథ్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధాశ్రమంలలో పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ

ఉదారత చాటిన రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు







**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 1,** అశ్వాపురం: మండలంలోని హరిఫా అండ్ రోస్ని, సీతారామపురంలోని మానవీయ వృద్ధాశ్రమంలో శుక్రవారం అశ్వాపురంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ మాట్లాడుతూ కొంతమంది వృద్ధులు తమ జీవితపు మలి సంధ్యలో పడుతున్న ఇబ్బందులను తెలియజేయడంతోపాటు వారికి సహాయం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వృద్ధాశ్రమంలోని వృద్ధులతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం ముఖ్యఅతిథిగా ఎంఈఓ నాగయ్య



**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 1,**పినపాక మండల పరిధిలోని గోపాలరావుపేట ప్రాథమిక పాఠశాలలో దశాబ్దకాలం పాటుగా పనిచేసిన ఉపాధ్యాయులు రాంబాబు, మోహన్ లకు శుక్రవారం నాడు ఆపాఠశాల నూతన ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి కొమరం నాగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయుని ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వ సాధారణం అన్నారు. ఉపాధ్యాయులు ఏ పాఠశాలలకు వెళ్ళిన సమయ పాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. సుదీర్ఘకాలం పాటు విద్యార్థులకు ఉత్తమ బోధనచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు రాంబాబు, మోహన్ ల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛం అందజేసి , శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు రాంబాబు, ఉపాధ్యాయులు మోహన్ లు మాట్లాడుతూ... పుష్కర కాలంపాటు ఈ పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్ళడం సొంతింటిని వదిలి వెళ్ళినట్టుగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. ఇంతకాలం విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన అధికారులకు, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నూతన ఉపాధ్యాయులు వినయ్, లక్ష్మీ మరియు దీవెన కుమారీలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పినపాక స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రమణ, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.


# ఇందిరా గాంధీ ఆశయాల సాధనకై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి.

## రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీ సీ ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 01,** భారత ప్రధానిగా ఇందిరా గాంధీ చేపట్టిన సంక్షేమ పథకాలు, ఆశయాల సాధనకై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలనీ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీ సీ ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన భారత మాజీ ప్రధాని, భారతరత్న, దివంగతః ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం స్థానిక అయ్యప్పనగర్ లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశం నిర్వహించి దేశానికి ఆమె చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేదరికం నిర్మూలన, హరిత విప్లవానికి నిరంతరం శ్రమించిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని, అంటరానితనాన్ని రూపుమాపడానికి అహర్నిశలు పాటుపడిన మహోన్నతవ్యక్తి అని కొత్వాల అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలకను గుణంగా తెలంగాణా రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని
కొత్వాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, చింతా నాగరాజు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, వాసుమల్ల సుందర్ రావు, షైక్ చాంద్ పాషా, ధర్మసోత్ ఉపేందర్, పాబోలు నాగేశ్వరరావు, పైడిపల్లి మహేష్, కాపా శ్రీనివాసరావు, మస్నా శ్రీనివాస్, పాకలపాటి రోశయ్య చౌదరి, సందు ప్రభాకర్, యమ్మన మల్లిఖార్జున్, నక్కా నర్సింహారావు, సల్వాది రత్నం, సెట్టి కమలాకర్‌లి, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగం అజరామరం. పీడిత ప్రజల విముక్తి కి విప్లవోద్యమమే మార్గం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 01,**నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభల సందర్భంగా సిపిఐ (ఎం- ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మర్కోడు గ్రామంలో ప్రదర్శన నిర్వహించటం జరిగింది. అనంతరం సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం లోని అమరుడు కా..పాయం లక్ష్మయ్య స్థూపం ఎర్ర జెండ ఎగురవేసి విప్లవ జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కై... దున్నే వాడికే భూమి నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలుకొని నక్సల్బరీ, శ్రీకాకుళం గిరిజన సాయుధ రైతాంగ పోరాటాల్లో వేలాది వీరులు అమరులయ్యారు. అంతే కాకుండా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చూపిన ప్రతిఘటన పోరు మార్గంలో ముఖ్యంగా గోదావరి లోయ పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న ప్రతిఘటన పోరాటాలలో పోలీసు బూటకపు ఎదురుకాల్పుల్లో కొందరు, అనారోగ్యంతో కొందరు అమరులయ్యారని వారి పోరాటాల ఫలితంగానే నేడు గిరిజన ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు కనీస అభివృద్ధికి నోచుకున్నాయని సుదీర్ఘమైన భూమి సమస్యను పక్కకు నెట్టేందుకు, విప్లవోద్యమన్ని అణిచివేసేందుకు అభివృద్ధి జపంతో పాలకులు ప్రజలను నేడు పక్కదోవ పట్టిస్తున్నారు. బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలంతో అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలో మతం పేరుతో దేశంలో మతోన్మాద దాడులు పెరిగినాయి. దళితుల మీద దాడులు తీవ్రంగా జరుగుతున్నాయి. అటవి హక్కుల చట్టం సవరణ పేరుతో అడవి నుండి అదివాసులను ఖాళీ చేపిస్తూ అడవి సంపద బహుళ జాతి కంపెనీల కు కట్టపెట్టెదుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో పాలకుల కుట్రలను చిత్తు చేస్తూ గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం కొనసాగుతుందని దేశంలో ప్రతిఘటన పోరాటాలను ఉధృతం చేస్తూ దోపిడి వర్గాన్ని కూల్చడం అమరవీరులకు నిజమైన నివాళి అని అందుకని అందరూ కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొమరం సత్యనారాయణ, జిల్లా నాయకులు బి రాంసింగ్, ఉప్పరబోయిన రాంమూర్తి, గొగ్గెల పాపారావు, సుగుణ నాయకులు కందగట్ల సురేందర్, వీరమల్ల ఉమ, మల్లారెడ్డి, రాంచందర్, భూషణం, కిషన్, బుచ్చిరాజు పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి జె గణేష్, పి వై ఎల్ నాయకుడు అర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో.. మల్లూర్ తండాలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్ పంపిణీ..







**తల్లాడ, నవంబర్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని మల్సూర్ తండా గ్రామంలో విద్యార్థులకు బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు పంపిణీ చేశారు. బహుజన సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు నిరుపేదలకు దుప్పట్లు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని, గిరిజన గ్రామం కావడంతో పేద విద్యార్థులు ఉంటారని అందువల్ల వీటిని పంపిణీ చేసినట్లు వెల్లడించారు. అనంతరం విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, పాఠశాల హెచ్ఎం అనుపమ, ఉపాధ్యాయులు ప్రగతి, మాజీ ఉప సర్పంచ్ బాల, నాయకులు మాలోతు హుస్సేన్, బానోతు కృష్ణ, సేవా సమితి సభ్యులు బోనాసి శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిబిజికెయస్ ప్రత్యేక చొరవ తోనే ఏరియా నందు కొత్త క్వార్టర్ ప్రతిపాదనలకు శ్రీకారం

ఏరియా జి యం దుర్గం రామ చందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి




**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 1,** మణుగూరు ఏరియా మనుగడకోసం ప్రాజెక్ట్ అనుమతుల కోసం అన్వేషణ చేస్తునే ఏరియా కార్మిక సంక్షేమం పై ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమైన అంశం అని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి తెలియచేశారు. ఏరియా నందు240 యం. సి కొత్త క్వార్టర్ ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి కార్పొరేట్ స్థాయి అధికారుల అనుమతులకు పంపడం సంతోషకరమైన అంశం అని తెలిపారు. టి బి జి కె యస్ ప్రతిపాదనలు ఒక్కక్కటిగా ఏరియా నందు అమలు కావడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. ఇప్పటికే కాలనీ ఏరియా నందు అంతర్గత రోడ్ల మరమ్మత్తుల కోసం యాజమాన్యం రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం పనులు కూడా మరికొద్ది రోజుల్లోనే ప్రారంభం కానుండడం, సుమారు కోటి రూపాయలు నిధులు వెచ్చించి యం. సి క్వార్టర్ లకు పార్కింగ్ షెడ్ నిర్మాణాలు చేపట్టడం ఆ పనులు కూడా చివరి దశలో ఉండడం తో కార్మిక వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు... సంత పక్కన నిర్మించిన యం. సి క్వార్టర్ లకు పార్కింగ్ షెడ్ లు నిర్మించడానికి అనుకూలంగా లేనందున ఆయా బ్లాక్ లలో నివాసం ఉండే వాసులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పార్కింగ్ షెడ్ లు ఏర్పాటు చేసే అంశంలో యాజమాన్యం చొరవ చూపాలని అయన తెలియచేశారు. కార్మిక సంక్షేమం పేరిట యాజమాన్యం చేకూర్చే ప్రయోజనాలు ఏరియా వార్షిక లక్ష్యాల సాధనకు ఎంతగానో దోహద పడతాయని అయన ఆశాభావం వ్యక్తం చేశారు. సంస్థ ప్రగతి కోసం అహర్నిశలు కష్టపడి పని చేసే కార్మిక శ్రమకు గుర్తింపుగా కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ వారధిగా నిలుస్తున్న ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ కు, తోడ్పాటు అందిస్తున్న అధికారులకు మణుగూరు టి బి జి కె యస్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

- దేశంలోనే మొట్టమొదట ఏర్పడిన కార్మిక సంఘం ఏఐటియుసి
- జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య నవంబర్ 01**దేశంలోనే మొట్టమొదట ఏర్పడిన సంఘం ఏఐటీయూసీ అని జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అన్నారు.

ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక అనుమాల లింగయ్య భవన్లో కార్మికులు గురువారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఏఐటీయూసీ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ దేశంలో స్వాతంత్రం పూర్వమే ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం వారన్నారు. 1920లో ఏర్పడిన ఈ కార్మిక సంఘానికి జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, మహా నాయకులు నాయకత్వం వహించారని వారి ఈ సందర్భంగా తెలియజేశారు. నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన పార్లమెంటులో,బయట అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘనత ఏఐటియుసి ది అనిఅన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం చేయటంలో భారతదేశంలో కీలక పాత్ర పోషించిందని వారన్నారు. ప్రపంచీకరణ ప్రైవేటీకరణ సరళీకరణ, విధానాలతో కార్మిక హక్కులను కాల రాయబడుతున్నాయని, కార్పొరేట్ శక్తులు మరింతగా దోపిడికి పాల్పడుతున్నాయని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాలు నిర్వహించాలని వారన్నారు. బీహార్ హమాలీల కొరకు వారు హిందీలో మాట్లాడి కార్మికుల్ని ఉత్తేజపరిచారు. ఈనెల 10వ తారీఖున కోదాడలో జరిగే బీహార్ వలస కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, సివిల్ సప్లై కార్మికులు, అసంఘటిత రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షు లు కంబాల శ్రీనివాస్, ఏఐటియుసి ప్రాంతీయ గౌరవా ధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్, రైతు సంఘం పట్టణ అధ్యక్షు లు జక్కుల రమేష్, శ్యామ్ సన్ తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాధి కోల్పోతున్న స్థానిక కార్పెంటర్లు

**50 సంవత్సరాలు దాటిన కార్పెంటర్లకు పింఛన్ అందించాలి**

**గౌరవ అధ్యక్షులు చేపూరి నరసింహ రావు**



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య**

కార్పెంటర్లు జీవనోపాధి కోల్పోతున్నారని ప్రభుత్వం వారిని వెంటనే ఆదుకోవాలని కార్పెంటర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చేపూరి నరసింహారావు అన్నారు. శ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పడినటువంటి కార్పెంటర్ యూనియన్ మొట్టమొదటి సమావేశం గౌరవాధ్యక్షులైన చేపూరి నరసింహ చారి రాగి శ్రీనివాసచారి అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో కొన్ని తీర్మాలను కార్పెంటర్ యొక్క సమస్యలు ప్రస్తావించడం జరిగింది కార్పెంటర్లకు జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఇతర ప్రాంతాలు వచ్చిన కార్పెంటర్లు వలన లోకల్ కార్పెంటర్లకు పని లేక ఇబ్బంది పడుతున్నారు కార్పెంటర్లు కొన్ని తీర్మానాలు చేసుకోవడం జరిగింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నూతన ఏర్పడినటువంటి కార్పెంటర్ కి సభ్యత్వం తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వం పేద కార్పెంటర్లను ఆదుకోవాలని ఇందిరమ్మ ఇండ్లనుఅర్హులైన కార్పెంటర్లకు ఇవ్వాలని రామస్వామి గుట్ట దగ్గర డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అర్హులైన పేద కార్పెంటర్ లకు

50 సంవత్సరాల నిండిన ప్రతి కార్పెంటర్ వృత్తిదారునికి పెన్షన్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు ప్రతి కార్పెంటర్ ఏకతాటిపై నిలబడాలని సమావేశంలో తీర్మానించనైనది అనంతరం శ్రీ విఘ్నేశ్వర వుడ్ డిజైనింగ్ వర్క్స్ పి యశ్వంత్ ద్వారా టేపుల బహుకరణ జరిగింది

ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు గోధురిబ్రహ్మాచారి కార్యనిర్వాక అధ్యక్షుడు పెద్ద సూర్యనారాయణ చారి ప్రధాన కార్యదర్శి దేశ ఉపేంద్ర చారి కోశాధికారి రాగి రాజశేఖర్ దేవాలయ చైర్మన్ తాళ్లూరి హనుమాచారి బంగారు బ్రహ్మాచారి శ్రీపాది రంగయ్య చారి నాగాచారి ఆనపు శ్రీనివాసచారి మంగాచారి రుద్రోజు శ్రీనివాసచారి లింగగిరి దుర్గా కేశవరపు బ్రహ్మాచారి చికాకుల అనిల్ హరీష్ చారి శ్రావణి చారి బ్రహ్మాచారి నరసింహ చారి వెంకటాచారి శ్రీనివాసచారి చెల్లాల లక్ష్మణాచారి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మైత్రి (పి ఎన్ ఆర్) టౌన్షిప్ లో నడిరోడ్లో దర్జాగా బోర్ వేసిన దృశ్యం




సీకే న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం/ సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం గ్రామపంచాయతీలో మైత్రి వెంచర్ లో (పిఎన్ఆర్) దర్జాగా రోడ్డు కబ్జా చేసి నడిరోడ్లో బోరు వేసి నీళ్లు అపార్ట్మెంట్లోకి సప్లై చేసుకుంటు న్న మైనమిది అపార్ట్మెంట్లో నీళ్లు లేవని నడిరోడ్లో బోరు వేసి వాడుకుంటున్నారు ఇలా రోడ్లు కబ్జాలు చేసి ఇష్టానుసారంగా బోర్లు వేసుకుంటూ పోతే గ్రామపంచాయతీ చూసి చూడనట్టు వ్యవహరించడం సరికాదు అని కాలానివాసులు అంటున్నారు పిఎన్ఆర్ లో నిర్మాణాల్లో గాని ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం సర్వసాధారణం అయిపోయింది ఇలా చేసుకుంటూ పోతే గ్రామపంచాయతీకి చెడ్డ పేరు రావడం ఖాయం ఇకనైనా ఇలాంటివి జరగకుండా గ్రామపంచాయతీ కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు నీరు లేకుండా నిర్మాణం చేపడితే బిల్డర్ పైన చర్యలు తీసుకోవాలి ఇలా నడిరోడ్లో బోరు వేసి ఇతరులకు ఇబ్బంది కలిగించడం సరికాదు దయచేసి ఈ రోడ్ లో బోరు వేసిన వారిపైన చర్యలు తీసుకో వలసిందిగా కోరుతున్నారు

## నంబర్ ప్లేట్ లేని 100 వాహనాలు సీజ్ చేసిన మనుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్



**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 1,**

మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సుమారు 100 వాహనాలను సీజ్ చేసిన మణుగూరు పోలీసులు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నలుగురు సబ్ ఇన్స్పెక్టర్ల సహకారంతో సీట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అన్ని అనుమతులు ఉన్న వాహనాలను గుర్తించి వదిలిపెట్టారు. సరైన కాగితాలు, నెంబర్ ప్లేట్లు, లైసెన్సులు లేని వాహనాలను స్టేషన్లో ఉంచారు. నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలన్నారు

# అమరవీరుల ఆశయా సాధనకై పోరాడుదాం..

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ.**



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 01,** భూమి భుక్తి విముక్తి కోసం తమ నూరేళ్ల జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేసిన అమరవీరుల ఆశయ సాధనకై పోరాడాలని అలా పోరాడినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు భూక్య హర్ష ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం టేకులపల్లి లో కాచినపల్లి అమరవీరుల స్మారక వర్ధంతిని నిర్వహించారు .ముందుగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు భూక్య హర్జా జండా ఆవిష్కరించగా అనంతరం కల్తీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డి ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల విముక్తికై వారి సమస్యల పరిష్కారం కై పోరాడుతూ అమరులైన వీరులకు జోహార్లు అర్పించారు .మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షురాలు చింతా లక్ష్మి మేజర్ బేతంపూడి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నోముల పరశురాములు లను ప్రజాప్రతినిధులు అని చూడకుండా పోలీసులు పట్టుకొని కాల్చి చంపారని అన్నారు .రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నంబూరి సీతారామారావు సహచరిని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు సుశే నా కుమారినీ కాల్చి చంపేశారని ఎన్కౌంటర్ అంటూ కట్టు కథలు అల్లి ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందిందని అన్నారు. కామ్రేడ్ కోటన్న కామ్రేడ్ ఎల్లన్న ఇంకా ఎంతో మంది అమరవీరులు నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం జీవితాంతం పోరాడిన వీరులని అన్నారు. పోడు భూముల పరిరక్షణ కోసం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజల ఆధారాభిమానాలను పొందిన నాయకులని కొనియాడారు..అమరుల ఆశి యా సాధన కోసం ఐక్యంగా ఉద్యమించడం మూలానే వారి ఆశి యా సాధన కోసం పోరాడిన వారు అవుతావని సిద్ధాంతా రాద్ధాంతాలతో పోరాట వారసత్వాన్ని విడమార్చటం ద్వారా వారి

త్యాగాలకు పాతర వేసిన వారం అమ్ముతావని అన్నారు. కావున అమరుల సాక్షిగా వారి బాటలో పయనించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు .ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు. గుగులోతు రామచందర్. బానోతు వెంకట్రామ్ . చ%శీ%ధ్య .ధరావత్ వెంకన్న. శంకరాచారి .భూక్య నర్సింగ్ .బాలాజీ .మాజీ సర్పంచ్ భూక్య కీర్యా. బోడ మంచా. బిచ్చ చింతా లాలమ్మ .నోముల భానుచందర్ తదితరులు పాల్గొన్నారు .

## నేడే మట్టపల్లిలో రజక కులస్తుల సమావేశము



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య నవంబర్ 01**

సూర్యపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామం లో ఉన్న రజక అన్నదాన సత్రం భవనంలోనేడు ఉదయం 10 గంటలకు రజక కులస్తుల సమావేశం జరుగునని. రజక సత్రం నిర్మాణముకు సహకరించిన దాతలు మరియు రజక కుల బందువులు అందరూ హాజరు కావాలని ఆహ్వానకమిటి సబ్యులు కోరారు. ఈ సమావేశంలో మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన సన్నిధిన ఉన్న రజక అన్నదాన సత్రంను పవిత్ర కార్తీకమాసంలో స్వామి వారి దర్శనానికి వెళ్ళే వారు, ఇతర శుభ ప్రాముఖ్యత రోజులలో కుల బందువులు సత్రం ఉపయోగించుట, సత్రం వద్ద వాచ్ మెన్ నియమించటం మరియు సత్రం అభివృద్ధి అంశాలు సలహాలు ఇతర అంశాలపై చర్చలు వాటికనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి రజక సత్రం అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేయలేదని, ఈ నెల 3 న మట్టపల్లిలో ఉన్న రజక అన్నదాన సత్ర నిర్వహణ గురించి కమిటీ వేయడానికి అందరి అభిప్రాయం మేరకు రజక మిత్రులు చందా దారులు నిర్ణయించడం జరిగినందున ఇట్టి విషయాన్ని చర్చించడానికి ఆదివారం జరిగే ఇట్టి సమావేశానికి ఉభయ తెలుగు రాష్ట్రాల రజక కులస్తులు సత్రం భవన నిర్మాణ చందారులందరూ తప్పనిసరి హాజరై విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటి కోరారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 01,**

ఈనెల 6 నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం పాల్వంచ మండలం పునుకుల గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబాలకు గుర్తింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని ఎన్యుమరేటర్ల కు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఒక్క ఎన్యూమరేటర్ వారికీ కేటాయించిన బ్లాక్ ప్రకారముగా ప్రతి ఇంటిని ప్రతి కుటుంబము ను గుర్తించాలని, శుక్రవారం నుండి 3 వ తేదీ వరకు ఇట్టి ఇంటి గుర్తింపును పూర్తి చేసి ప్రతి కుటుంబము న కు హౌస్ లిస్టింగ్ స్టికర్ ను అతికించాలని తెలియ చేసినారు. ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఈ సర్వే ఉద్దేశ్యం రాష్ట్రము లోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశములు మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం మరియు వాటిని అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు తెలియ చేసి అందరు ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొనేలా చేయాలి అని తెలియ చేసినారు. ఎన్యుమారెటర్లు సర్వే చేయుటకు తీసుకోవాలసిన జాగ్రత్తలు,సూచనలు తెలియచేసినారు. ఈ కార్యక్రమం లో పాల్వంచ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె విజయభాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి బి నారాయణ, పంచాయతీ కార్యదర్శి బి బాబూరావు, అంగన్వాడీ టీచర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజం



**నవంబర్ 01 చేగుంట (సీ కే న్యూస్):** మెదక్ జిల్లా చేగుంట మండల పరిది లోని కాసాన పల్లి తండా లో గత దాదాపుగా 12 సం.రాలు గా పని చేసి సాధారణ బదిలీలలో భాగంగా మాసాయిపేట మండలంకు వెళ్లడం జరిగింది, నేడు జరిగిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో భాగంగా కసానపల్లి ప్రధానోపాధ్యా యులు నాయకం స్వాతి ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమరశేఖర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, చిన్న శివునూర్ ఉపాధ్యాయులు రాజశేఖర్, కసానపల్లి ఉపాధ్యాయులు రాజశేఖర్, వీవో చైర్మన్ శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్ వీణ, పిల్లల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొని వీడ్కోలు నిర్వహించారు,పాఠశాల తరపున కనకయ్య సార్ కి చిరు సన్మానం,సత్కారం అందించారు, కనకయ్య సార్

పాఠశాలకు చేసిన సేవలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు కనకయ్య సార్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ చిరు సన్మానం చేశారు, ఈ కార్యక్రమం వివిధ గ్రామాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్టలో స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి వేడుకలు.

**సికే న్యూస్ యాదగిరిగుట్ట, (మధు ) అక్టోబర్ 1**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శుక్రవారం స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మంట పంలో 108 కలశాలకు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శతఘటభిషేకం వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం కల శాలలో మంత్రపురితమైన జలంతో స్వామి వారిని అభిషేకించారు. స్వామివారి అనుబంధ ఆలయమైన పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో స్వాతి వేడుకలు జరిపారు. భక్తులు స్వాతి నక్షత్రం సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కొండ చుట్టూ గిరి ప్రదక్షణ చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహచార్యులు, ఉప ప్రధానార్చకులు లక్ష్మణాచార్యులు, శ్రీనివాసచార్యులు, కిరణ్ కుమార్ చార్యులు, సిద్ధార్థ చార్యులు,వినయ్ కుమార్ చార్యులు, అనిల్ కుమార్ చార్యులు, ఆలయ సూపర్డెంట్ రామారావు, ఇంచార్జ్ కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళపై అత్యాచార యత్నం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోని

**ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితురాలికి పరిహారం ఇవ్వాలి**

**కేవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెముడాల పరశురాములు డిమాండ్**



వేములపల్లి సీకే న్యూస్ నవంబర్01 నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఎస్టీ మహిళపై అత్యాచార ఎత్నానికి ప్రయత్నించిన అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంట కృష్ణయ్య యాదవ్ పై చట్టపరమైన చర్య తీసుకొవాలని ఆ కుటుంబానికి న్యాయం చేకూరేటట్టు చూడాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెముడాల పరశురాములు డిమాండ్ చేశారు. అత్యాచారయత్నం ఘటన జరిగి పది రోజులు కావస్తున్న సంబంధిత పోలీస్ అధికారులు గుట్టు చప్పుడు కాకుండ వేములపల్లి పోలీస్ ఉంచారాని స్టేషన్లో బాదితురాలి కుటుంబ సభ్యులు కేసు పెట్టిన పిటిషన్ ని పరిగణలోకి తీసుకోలేదని ఒక ఎస్టీ మహిళ పైన అత్యాచార యత్నం జరిగితే స్పందించలేదని ఇప్పటికైనా పోలీస్ అధికారులు గంట కృష్ణయ్య యాదవ్ అనే వ్యక్తిని తక్షణమే అత్యాచారయత్నం అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుందని నేటికీ గ్రామాలలో ఎస్సీ,ఎస్టీల పైన దాడులు,దౌర్జన్యాలు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కెవిపిఎస్ జిల్లా నాయకులు తక్కెలపల్లి శ్యామ్ కుమార్ మరియు మండల కమిటీ డిమాండ్ చేశారు. శుక్రవారం బాధితురాలి కుటుంబాన్ని కలిసి బాధితురాలి భర్త ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని. గిరిజన బాధితురాలికి తగిన న్యాయం చేయాలని,నిందితున్ని చట్టపరంగా శిక్షించాలని కోరారు.

## చింతోని చిలక లో ఆరోగ్య కేంద్ర వైద్య బృందం చేత జ్వర సర్వే, ఫ్రైడే డ్రై డే



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 01**మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆదేశానుసారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం చింతోని చెలక తండ గ్రామంలో ఇల్లు ఇల్లు తిరిగి జ్వర సర్వే ఫ్రైడే డ్రైడె చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా జీవించాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత తో పాటు అందుబాటులో ఉన్న చక్కటి పోషకాహారం తీసుకుంటూ వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉండాలని అలాగే వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎటువంటి నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని వారానికి రెండు సార్లు డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని ఇది గ్రామంలోని ప్రతి ఒక వ్యక్తి బాధ్యత అని అలాగే కలుషితమైన నీటి ద్వారా మరియు కలుషితమైన ఆహారాలు భుజించడం ద్వారా టైఫాయిడ్ కామెర్లు వాంతులు విరోచనాలు ప్రభలుతాయి కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో బహిరంగ ప్రదేశాలలోని అపరిశుభ్రమైన ఆహార పదార్థాలు నీరు తీసుకోవద్దని వైద్య సిబ్బంది ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి చికిత్సను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి దేవా,సూపర్వైజర్లు కౌసల్య సింగ్ గుజ్జ విజయ, ధనసరి రాంబాబు, ఏఎన్ఎంలు వీరభద్రమ్మ లక్ష్మీబాయి కమల సుజాత పద్మ ఆదిలక్ష్మి జయమ్మ సరోజ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గర్జన సభను విజయవంతం చేయండి పిఎసిఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్



**మాడుగులపల్లి సికె న్యూస్ నవంబర్ 01**నవంబర్ 3న మిర్యాలగూడ లోనిర్వహించనున్న బిసి సింహగర్జనమహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘంజిల్లా నాయకులు,వేములపల్లి ఉమ్మడి మండల పిఎసిఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్ కోరారు. శుక్రవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జనాభాలో 65 శాతానికిపైగాఉన్నటువంటి బీసీలకురాజ్యాధికారందక్కాలని,బీసీ గణనను చేపట్టి సత్వర మేపూర్తిచేసిజనాభాప్రతిపాదికన బీసీలకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో అవకాశాలు కల్పించాలన్నారు. బీసీల ఐక్యత తోపాటు హక్కుల సాధన కోసం నవంబర్ 3న మిర్యాలగూడ లో నిర్వహించనున్న బీసీ సింహ గర్జన బహిరంగసభకు పార్టీలకు అతీతంగా బీసీ లందరు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

## పెద్దమ్మతల్లి కి ఘనంగా పంచామృతాభిషేకము.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)నవంబర్ 01,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతముల తో వైభవముగా అభిషేకము నిర్వహించ బడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయం లోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. . ఇట్టి కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# తెలుగు లోగిళ్లలో పెళ్లి బాజాలు, కళ్యాణ మండపాలకు భారీ డిమాండ్





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య నవంబర్ 01**దీపావళి పండుగ ముగిసిన వెంటనే శుభ ముహూర్తాలు ప్రారంభం అవ్వనున్నాయి పెళ్లిళ్లు గృహప్రవేశాలు వంటి శుభకార్యాల సీజన్ మొదలకానుంది నవంబర్ నెలలో 3 ,7, 8, 9, 10, 13, 14, 15, 16, 17, డిసెంబర్ నెలలో 5 ,6 ,7 ,8, 9, 10 ,13, 14 ,15, 18,22 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు. ఆయా రోజుల్లో దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో వివాహాలు జరుగుతాయని అంచనా
మంచి ముహూర్తాలు ఉండడంతో తల్లిదండ్రులు తమ పిల్లల పెళ్లి ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో ఫంక్షన్ హాళ్ళు, పురోహితులకు, మంగళ వాయిద్యాలు, ఫుడ్ క్యాటరింగ్, డెకరేషన్, ఫోటోగ్రాఫర్లకు,షామియానా పూలదండలు, పండ్లు తదితర వ్యాపారులకు ఈ కొన్ని రోజులు చేతి నిండా పని దొరకనుంది. ఈ ముహూర్తాలు దాటితో సంక్రాంతి మూఢాలు వస్తాయి. మళ్లీ శుభకార్యాలకు ఫిబ్రవరి, మార్చి నెల వరకు ఆగాల్సి ఉంటుంది. నవంబర్, డిసెంబర్ నెలలో వరుస ముహూర్తాలతో కళ్యాణ మండపాలకు డిమాండ్ భారీగా పెరిగింది. నెల రోజుల ముందే బుకింగ్స్ అయిపోయాయని నిర్వాహకులు చెబుతున్నారు. హోదాకు తగిన విధంగా ఉండేలా ఎక్కువ మంది ఏసీ ఫంక్షన్ హాల్స్ ను బుక్ చేసుకుంటున్నారు.
కళ్యాణ మండపాల నిర్వాహకులు.కంబైన్డ్ ప్యాకేజీలు ఇస్తున్నారు. కేటరింగ్, మండపం డెకరేషన్, పురోహితులు, బ్యాండ్ ఇలా అన్ని కలిపి ఒక ప్యాకేజీ రూపంలో చెబుతున్నారు. ప్రాంతాన్ని బట్టి కళ్యాణ మండపాలకు రూ.20 వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. అలాగే దీపావళి, పెళ్లిళ్ల ముహూర్తాలు ఉండడంతో బంగారం, వస్త్ర దుకాణాలు రద్దీ ఉంటున్నాయి. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి వాళ్లు బంగారం కోసం స్థానిక జ్యువెలర్స్ షాపులకు వెళ్తున్నారు. సంపన్నులు మాత్రం హైదరాబాద్, దూర ప్రాంతాలకు వెళ్లి ఆభరణాలు కొనుగోలు చేస్తున్నారు.

# యాదగిరిగుట్టలో స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి వేడుకలు.





**సికె న్యూస్ యాదగిరిగుట్ట, (మధు ) అక్టోబర్ 1**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శుక్రవారం స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయ ముఖ మంట పంలో 108 కలశాలకు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శతఘటభిషేకం వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం కల శాలలో మంత్రపురితమైన జలంతో స్వామి వారిని అభిషేకించారు. స్వామివారి అనుబంధ ఆలయమైన పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో స్వాతి వేడుకలు జరిపారు. భక్తులు స్వాతి నక్షత్రం సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కొండ చుట్టూ గిరి ప్రదక్షణ చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహచార్యులు, ఉప ప్రధానార్చకులు లక్ష్మణాచార్యులు, శ్రీనివాసచార్యులు, కిరణ్ కుమార్ చార్యులు, సిద్దార్థ చార్యులు,వినయ్ కుమార్ చార్యులు, అనిల్ కుమార్ చార్యులు, ఆలయ సూపర్డెంట్ రామారావు, ఇంచార్జ్ కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.బి.బి.ఎస్ సీటు వచ్చిన పెనుబల్లి హర్షిత నీ అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 01,**భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుమ్ముగూడెం మండలం చిన్న ఆర్లగూడెం గ్రామం లో పెనుబల్లి. హర్షిత తండ్రి: శంకర్ రావు కుమార్తెకు ఎం.బి.బి ఎస్. సీటు వచ్చిందని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆశీర్వాదం తీసుకోన్నారు. గిరిజన కుటుంబంలో జన్మించిన ఈ చదువుల తల్లికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి వచ్చిన వెంటనే స్పందించిన గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ప్రతి సంవత్సరం చదువుకోడానికి బుక్స్ కు అయ్యే ఖర్చును తానే భరిస్తా నని వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకి పెనుబల్లి హర్షిత వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి పినపాక ఆటో యూనియన్ చే ఆర్థిక సాయం



**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 1,**
భద్రాద్రి కొత్తగూడెం పినపాక మండలం పినపాక గ్రామం సోంపల్లి సాయిబు గత కొన్ని రోజులు క్రితం అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబానికి పినపాక ఆటో యూనియన్ వారిచే 25 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఆటో యూనియన్ సభ్యులు బోడ తిరుపతి, లింగమల్లు, ఉస్మాన్, తోకల సతీష్, సాయికుమార్, కోడి రెక్కల సత్యం, బాలసాని విజయ్, సాయిరాం, వర సంకీర్త, సోంపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## బీర్ల ఐలయ్యను కలిసిన ముల్కల పల్లి నాయకులు



**సికే న్యూ స్ యాదగిరి గుట్ల (మధు )అక్టోబర్ 1**
ముల్కల పల్లి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను ముల్కల పల్లి గ్రామ యూత్ నాయకులు శుక్ర వారం కలిశారు. శనివారంజరిగే సదర్ ఉత్య వాలకు రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో తుర్కపల్లి మండల యూత్ అధ్యక్షులు బాలు యాదవ్.గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్ యాదవ్. గుండె బోయిన ప్ర వీణ్ యాదవ్. సాయి యాదవ్. జీవన్ యాదవ్ వెంకటేష్. పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో సామూహిక గిరి ప్రదక్షిణ...



**సికే న్యూస్ యాదగిరిగుట్ట,( మధు ) అక్టోబర్ 1**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకొని శుక్రవారం దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక గిరి ప్రదక్షిణ నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద స్వామివారి పాదాల వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఈవో భాస్కర్ రావు ప్రత్యేక పూజలు చేసి గిరి ప్రదక్షిణ ప్రారంభించారు. ఈవో భాస్కర్ రావు తో పాటు ఆలయ అధికారులు, ఎస్పీఎఫ్ అధికారులు సిబ్బంది, హైదరాబాద్ భక్తి భజన సంకీర్త న ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తి గీతాలు భజనలు చేస్తూ 2 వేల మంది భజన బృందం సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కొండ చుట్టూ కాలినడకన ప్రదక్షిణలు చేశారు. అనంతరం కొండపైకి చేరుకొని గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు శర్మ, కిరణ్ కుమార్ చార్యులు, భార్గవచార్యులు, ఏఈఓ జూ శెట్టి కృష్ణ, గజవెల్లి రఘు, ఎస్పీఎఫ్ ఎస్సై అనిల్, తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్



**సి కె న్యూస్, హనుమకొండ:**తెలంగాణ ప్రాంతంలో జరిగిన అణచివేతపై వీరోచిత పోరాటం చేసి రాష్ట్ర సాధన కోసం త్యాగపూరిత పోరాటాలు చేసిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ డిమాండ్ చేశారు. ఈ నెల 3న హన్మకొండ జిల్లా కేంద్రం పబ్లిక్ గార్డెన్ లో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సభ గోడపత్రికలను శుక్రవారం అంబేద్కర్ సెంటర్ లో ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఆంధ్ర ప్రాంతాన్ని తెలంగాణలో కలిపిన నాటి నుండి తెలంగాణ ప్రజల విముక్తి కోసం జరిగిన ఎన్నో పోరాటాల్లో ప్రతి గ్రామంలో నెత్తుటి మరకులున్నాయని, ఎందరో త్యాగపలితం, మరెందరో ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ఉద్యమకారులకు, అమరుల కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఉద్యమకారులను ఆదుకుంటామని వాగ్దానం చేయడంతో ఉద్యమకారులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచి అధికారంలో కూర్చోబెట్టారని, అధికారం చేపట్టి ఎనిమిది నెలలు గడిచినా ఉద్యమకారుల ఊసే లేదని అన్నారు. ఉద్యమకారులను, త్యాగధనులను నిర్లక్ష్యం చేసిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని, పోరాటాలు చేసి అలసి పోయిన ఉద్యమకారులను, ఉద్యమ కుటుంబాలను గుర్తించి వారికి అన్ని విధాల న్యాయం చేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్ రావు మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించడానికి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కమిటీని నియమించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఉద్యమకాలంలో నష్టపోయిన వారిని గుర్తించి వారికి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా తొలగించిన 469 మంది ఆర్టీసీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని అన్నారు. ఉద్యమకారుల పోరాటాలు, వారి ప్రాణ త్యాగాలు లేకుంటే తెలంగాణ సాధ్యమయ్యేది కాదని అలాంటి త్యాగధనులు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని, వారికి ఇంటి స్థలాలతో పాటు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల వేదిక వరంగల్ జిల్లా కన్వీనర్ కోంద్ర నర్సింగరావు, బి ఎల్ ఎఫ్ జిల్లా నాయకులు ఇతమ్ నగేష్, ఆర్టీసీ నాయకులు దొమ్మాటి రవీందర్, తెలంగాణ సాంస్కృతిక విభాగం నాయకులు బుల్లెట్ వెంకన్న, గడ్డం శరత్, తెలంగాణ ఆకాంక్షల వేదిక నాయకులు అమ్జద్ బేగ్, నవరత్న ఆనంద్, దుర్గదాస్, దార సూరి, మొషిన్, ఏస్ కె బాబు, గోపనబోయిన రాజు, రుద్రోజు నవీన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు

# కాశీ ఉమారామ లింగేశ్వర దేవస్థానంలో విశేష పూజలు.


# కార్యనిర్వహణ అధికారి ఎల్ రమాదేవి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 01,** కార్తీక మాసం సందర్భంగా సీతారామ చంద్రస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ కాశీ ఉమారామ లింగేశ్వర దేవస్థానంలో విశేష పూజలు నిర్వహించటం జరుగుతుందని సీతారామ చంద్రస్వామి దేవాలయం కార్యనిర్వహణ అధికారి ఎల్ రమాదేవి తెలియజేశారు. గురువారం ఈవో
కార్యాలయం లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ఉన్నతాధికారుల
ఆదేశాలు, సూచనల మేరకు, రామాలయానికి అనుబంధ దేవాలయమైన శ్రీ కాశి ఉమారామ లింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం నెల రోజులు విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కార్తీక మాసం నెల రోజులు ఉదయం మరియు సాయంత్రం దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రసాద వితరణ చేయనున్నామన్నారు. కార్తీక మాసంలో నాలుగు సోమవారాలు వస్తాయని, కాగా ఆ నాలుగు సోమవారాలు శివ కళ్యాణం జరిపించనున్నట్లు తెలియజేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేష పూజలను, నవంబర్ 27వ తారీఖున నదీ హారతి నిర్వహించ నున్నామని, సదరు కార్యక్రమాలకు, స్థానికులు భక్తుల సహకారం ఎంతో అవసరం అని ఈవో రమాదేవి అన్నారు. ముఖ్యంగా దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించ బోయే ప్రత్యేక పూజలకు మహిళా భక్తులు అధికంగా విచ్చేసే అవకాశం ఉన్నందున వారికోసం కార్తీక దీపాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. భద్రాద్రి రామాలయం తో పాటుగా అంతటి విశేష చరిత్ర కలిగిన శివాలయాని కి ఇంకా ప్రాముఖ్యతను తీసుకువచ్చే విధంగా చేసే ప్రయత్నంలో భాగంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ సలహాలు సూచనల మేరకు ఆలయంలో విశేష కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈవో తెలియజేశారు. ఈ రోజుల్లో నిర్వహించబోయే సాంస్కృతిక కార్యక్రమాల కు స్థానికంగా ఉండే కళాకారులను ఆహ్వానించ బోతున్నామని, కార్తీక మాస విశిష్టతను అందరికీ తెలియజేసే విధంగా ప్రవచనాలను ఏర్పాటు చేయనున్నట్లు ఈవో తెలియజేశారు.

# 1 కోటి 20 లక్షలు వ్యయం తో బీటీ రోడ్డు శంకుస్థాపన.





చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.
ఎమ్మెల్యే పాయం కి ఘన స్వాగతం పలికిన
కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ,( సాయి కౌశిక్),నవంబర్ 01,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతే
పట్టినగర్ లో బిటి రోడ్డు 2 కిలో మీటర్ మేరకు 1 కోటి 20 లక్షలు వ్యయం తో శంకుస్థాపన చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వారు మాట్లాడుతూ నియోజకవర్గం యొక్క అభివృద్దే తన ప్రథమ లక్ష్యం అని ఈ సందర్భంగా మాట్లాడారు స్థానిక ప్రజలు పలు సమస్యలు పై ఎమ్మెల్యే పాయంకి వినతి పత్రాలు అందజేశారు వెంటనే ఎమ్మెల్యే స్పందించి సమస్యలపై తగు అధికారులతో మాట్లాడి సమస్యలు వెంటనే పరిష్కారం కోసం కృషి చేయాలి అని అధికారులను ఆదేశించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, బూర్గంపాడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# బీసీ హక్కుల సాధన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కళ్లెం కృష్ణ..



**సి కే న్యూస్ యాదగిరిగుట్ట,(మధు ) అక్టోబర్ 1**బీసీ హక్కుల సాధన రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కళ్లెం కృష్ణ నియామకం అయ్యారు. ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణను రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. తన ఎన్నికకు సహకరించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు టి.వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణ మాట్లాడుతూ, బీసీ హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. బీసీలందరిని ఐక్యం చేసి, బీసీలకు రావాల్సిన వాటాపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని వెల్లఢించారు. బీసీలంతా ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమన్నారు.

# టీటిడీ బోర్డు లో బంజారులకు అవకాశం కల్పించాలి.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 01,**
కలియుగ ప్రత్యక్ష ధైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ స్వామివారి ఆశీస్సులు తెలుగు రాష్ట్రాల ప్రజలందరి పై ఉండి ప్రజలంతా ఆయురారోగ్యాల తో ఉండాలని స్వామివారి సన్నిధి లో ప్రార్థించినట్లు తెలియజేశారు.అనంతరం బలరాం నాయక్ మీడియాతో మాట్లాడుతూ తిరుమల లో సౌకర్యాలు మరియు ఏర్పాట్లు బాగున్నాయి అని అన్నారు. తిరుమల హథీరాంజీ మఠం తిరుమలలో వేంకటేశ్వర స్వామి భక్తుడైన హథీరాం బాలాజీ అనే భక్తుని పేరుమీదున్న మఠం. హథీరాంజీ మఠం కు సంబంధించిన భూముల ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక కమిషన్ ఏర్పాటు చేసి రక్షించాలని కోరారు. అదే విధంగా హథీరాంజీ మఠం ను అభివృద్ధి చేయాలని అన్నారు. టీటీడీ బోర్డులో బంజారా లకు కూడా అవకాశం కల్పించాలని కోరారు...

# మణుగూరు ఎస్సీ హాస్టల్లో విద్యార్థులు దీపావళి సంబరాలు





**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం, నవంబర్ 1**
మణుగూరు ఎస్సీ హాస్టల్లో దీపావళి పండుగ పురస్కరించుకొని హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు విద్యార్థులతో ఘనంగా దీపావళి పండగను జరుపుకొని ఆనంద హెూలీలో మునిగితేలారు. విద్యార్థులతో టపాసులు, చిచ్చుబడ్లు, తాటాకు, లక్ష్మీ బాంబులను పేల్చుకొని విద్యార్థులతో సంక్షేమ అధికారి దీపావళి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు)అక్టోబర్ 1**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సమయపాలన పాటించని సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తంచేశారు.అలాగే సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేషంట్స్ దగ్గరకు వెళ్ళి వైద్యం ఎలా చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ని పరిశీలించారు. సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్ కి షోకాస్ నోటీస్ జారీ చేశారు.

# 'రామానాయుడ'ని ఎప్పుడు వేయించుకుంటావ్ రానా?



రామానాయుడని ఎప్పుడు వేయించుకుంటావ్ రానా? రానా అసలు పేరేంటో తెలుసా? రామానాయుడు. తాతగారైన మూవీ మొఘల్ రామానాయుడు పెద్దకుమారుడు సురేష్ బాబు తొలి కుమారుడు కావడంతో రానాకి తాత పేరు పెట్టారు. కానీ ఆ పేరు ను రానాగా మార్చుకున్నాడు. ఎందుకంటే? అలా పిలుపించుకోవాలంటే రానాకి భయం. అంత గొప్ప లెజెండ్ పేరుతో తనని పిలవడం ఇష్టం లేదని.. తనకి ఆ అర్హత లేదని...ఆ పేరును ఓ బాధ్యతగా భావించి రానాగా మార్చుకున్నాడు. ఈ విషయాన్ని రానా స్వయంగా ఓ సందర్భంలో తెలిపాడు. మరి రానా రామానాయుడిగా మారేది ఎప్పుడు అంటే తాత గారిలా బాగా ఫేమస్ అయిన వేళ అలా మారుతాడేమో. రానా నటుడిగా ఇప్పటికే ఫేమస్. అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తున్నాడు. వైవిధ్యమైన కంటెంట్ ఉన్న సినిమాలు చేయడం అతడి ప్రత్యేకత. అతడు నటించిన %-%ఘాజీ%-% సినిమాకు జాతీయ అవార్డు కూడా వచ్చింది. బాహుబలి సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయ్యాడు. %బూశ్రీంశీ =ఘుం% - వాళ్ల ట్యాలెంట్ పై వాళ్లకే నమ్మకం లేదా? కానీ ఇది సరిపోదు. రానా ఇంకా సాధించాల్సింది చాలా ఉంది. నటుడిగా సోలోగా 500 కోట్లు వసూళ్లు తేగల సామర్థ్యం ఉన్న నటుడు. కానీ ఇంకా అలాంటి ప్రయత్నాలు చేయలేదు. కథలు అనుకుంటున్నాడు గానీ కుదరడం లేదు. అతడి మార్కెట్ సహా చాలా అంశాలు దృష్టిలో పెట్టుకుని చేయాల్సిన సినిమాలు కాబట్టి తొందర పడటం లేదు. అలాగే నిర్మాతగానూ సినిమాలు చేస్తున్నాడు. నవతరం ప్రతిభావంతుల్ని తాతగారి తరహాలోనే ప్రోత్సహించడంలో ముందుంటున్నాడు. ఇతర భాషల చిత్రాల్ని నిర్మాతగా అనువదించి తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నాడు. కానీ తాతగారి పేరు వేసుకోవడానికి ఇది సరిపోదు. నటుడిగా, నిర్మాతగా రానా చేయాల్సింది..సాధించాల్సింది ఇంకా చాలా ఉంది. ముందుగా పాన్ ఇండియాలో అతడు సోలోగా ఫేమస్ అవ్వాలి. నిర్మాతగా అతడు చేసే ప్రయత్నాలనేవి వాటంతటవే పలిస్తాయి. కానీ నటుడిగా మాత్రం తనకు తాను గా ఇంకా ఎదిగి చూపించాలి. అప్పుడే ధైర్యంగా దగ్గుబాటి రామానాయుడు అని టైటిల్స్ కార్డులో వేయించుకోగలడు.



ఈ కృతి శెట్టి చిత్రాలన్నీ ఆధునిక శైలికి సంబంధించినవి



రోష్ని వాలియా యొక్క దుస్తులు ప్రతి ఫ్యాషన్‌స్టార్‌కు అవసరం

## మీనాక్షి చౌదరి.. చూపులతోనే మత్తెక్కించేసింది

టాలీవుడ్‌లో అందాల భామగా పేరు తెచ్చుకున్న మీనాక్షి చౌదరి తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో మోడ్రన్ మరియు ట్రెడిషనల్ లుక్‌లో అదిరిపోయే పోజులిచ్చింది. కాస్తంత దేశీ గాళ్ లుక్‌లో సాంప్రదాయ దుస్తులు ధరించి, ఈ పిక్స్‌తో మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో "%వీఎ ఎవంఱ స్త్రఱతీశ్రీ ఎశీఎవత్%" అంటూ ఈ ఫోటోలను షేర్ చేసింది.ఆమె ఇచ్చిన గ్లామర్ స్టిల్స్ చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మీనాక్షి చౌదరి తన చీరలో పట్టు బంగారంతో కూడిన బ్రైట్గాతో మెరిసిపోతోంది, ఈ ఫోటోలలో ఆమె యొక్క అందం, స్టైల్ హైలెట్ అయ్యాయి. మీనాక్షి కెరీర్ గురించి చెప్పుకుంటే, 2018లో మిస్ గ్రాండ్ ఇండియా కిరీటం గెలుచుకొని, టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మొదటిసారి 'ఇచట వాహనములు నిలుపరాదు' చిత్రంతో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించింది.

ఆ తర్వాత రవితేజ సరసన 'ఖిలాడీ' చిత్రంలో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అలాగే, అడివి శేష్‌తో కలిసి నటించిన 'హిట్ 2' చిత్రం ఆమె నటనా ప్రతిభను మెరిపించింది. ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోల సరసన మంచి ప్రాజెక్ట్‌లు చేస్తూ, హీరోయిన్‌గా తన స్థానం పదిలం చేసుకుంటోంది. 'లక్కీ భాస్కర్' చిత్రంలో మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించింది. దీపావళి సందర్భంగా ఈ సినిమా అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ చిత్రంలో మీనాక్షి పాత్రకు మంచి స్కోప్ ఉందని, ఆ పాత్ర ద్వారా ఆమె తన గ్లామర్ తో పాటు నటనలో ప్రతిభను చూపే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. ఇటీవల ఆమె చేసిన ఈ ఫోటోషూట్ లో, మీనాక్షి సింపుల్ మరియు ఎలిగెంట్ లుక్‌లో, సాంప్రదాయభారతీయ దుస్తుల్లో కనిపిస్తూ, తన సొగసును అందరి ముందుకు తీసుకువచ్చింది. ఆమె వేసుకున్న లెహంగా, మెరిసే ఆభరణాలు, తన పొడవాటి జుట్టు ఈ ఫోటోలకు మరింత అందం తెచ్చాయి. ఆకర్షణీయమైన చిరునవ్వుతో స్టైలిష్ లుక్స్ ఇచ్చిన ఈ పిక్స్ ఆమె సోషల్ మీడియాలో పెద్ద రచ్చ చేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రమే కాకుండా, సినీ వర్గాలు కూడా ఆమె లుక్ పై ప్రశంసలు కురిపిస్తున్నాయి. గ్లామర్ ప్రపంచంలోనే కాకుండా, మీనాక్షి టాలీవుడ్‌లో తన నటనతోనూ మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది. ఈ ఫోటోషూట్ ఆమె అభిమానులకు నిజంగా ఒక ఫుల్ ఫీస్ట్ గా మారింది.

